




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:265 మంగళవారం 18-11-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## స్టీల్ ప్లాంట్ తీసేసి అక్కడ ఆ ప్లాన్..!

# జగన్ పై బాంబుపేల్చిన మాజీ సీఎస్..!






**అమరావతి, నవంబర్ 17 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** గత వైసీపీ ప్రభుత్వంలో సీఎస్ గా వ్యవహరించి, ఆ తర్వాత ఉద్వాసనకు గురైన ఎల్వీ సుబ్రమణ్యం అప్పట్లో సీఎంగా ఉన్న జగన్ వైఖరిపై తాజాగా ఒక ప్రైవేట్ టీవీ ఇంటర్వ్యూలో సంచలన విషయాలు వెల్లడించారు. జగన్ కు పలు విషయాలు తాను నిర్మొహమాటంగా చెప్పేవాడిని మాజీ సీఎస్ ఎల్వీ వెల్లడించారు. అప్పట్లో ఆయన చుట్టూ చేరిన అధికారులు ధైర్యంగా ఏ విషయం కూడా జగన్ కు చెప్పేవారు కాదన్నారు. ఆయన చెప్పినదానికి తలూపే వారిని సమర్థులైన అధికారులుగా జగన్ భావించేవారన్నారు. జగన్ గతంలో ఓ భయంకరమైన ఆలోచన తనకు చెప్పాడన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో జగన్ చెప్పిన ప్లాన్ ను ఎల్వీ సుబ్రమణ్యం బట్ట బయలు చేశారు.స్టీల్ ప్లాంట్ తీసేసి ఆ స్థానంలో కొత్త రాజధాని కడదామని జగన్ అప్పట్లో తనకు చెప్పాడని, దీంతో తాను షాకైనట్లు ఎల్వీ సుబ్రమణ్యం వెల్లడించారు. మనమెవరూ దీన్ని ఊహించలేమన్నారు. తాను దీనిపై జగన్ తో వాదించానన్నారు. దీంతో నీతో వచ్చిన సమస్య ఇది అని జగన్ చెప్పినట్లు ఎల్వీ తెలిపారు. జగన్ అసలు సీఎం పదవికి అర్హుడు కాదన్నారు. సమాజానికి పొంచి ఉన్న ప్రమాదం ఇలా ఉందన్నారు. మన శ్రేయస్సు కోరే వారిని, త్యాగబుద్ధితో పనిచేసే వారిని ఎన్నుకోవాలన్నారు.రాష్ట్రంలో అనేక మంది నాయకులు చాలా మందే ఉన్నారన్నారు. తాను కూడా అలాంటి వారిని చూశానన్నారు. 83 బ్యాచ్ లో వచ్చిన తాను కూడా త్యాగబుద్దులుగా ఉండేవారిని చూశానన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగే వాటి కోసం పనిచేయాలని, అధికారులకు ప్రేరణ ఇవ్వాలని, పార్టీకి చెందిన వారు గాడితప్పి పోతుంటే సరిచేయాలన్నారు. విశాఖలో తాను పెరిగానని, జగన్ కామెంట్స్ చూసి తాను ఆశ్చర్యపోయానన్నాడు. స్టీల్ ప్లాంట్ వల్ల కాలుష్యం ఉందన్నారని, తాను అంగీకరించకపోతే నువ్వు అన్నీ ఇలాగే మాట్లాడతావన్నారని గుర్తుచేసుకున్నారు.విశాఖ సిటీ మధ్యలో ఉన్న స్టీల్ ప్లాంట్ తీసేసి 33 వేల ఎకరాల్లో రాజధాని కట్టేద్దామన్నారని ఎల్వీ గుర్తుచేసుకున్నారు. ఇలాంటి ఆలోచనలు అన్నీ జగన్ లో ఎలా వచ్చాయి, ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలన్నారు. ఓ సీఎం తల్చుకుంటే సమాజంలో ఏ స్థాయిలో ఉన్న వారైనా ముందుకొచ్చి తన వల్ల ఏదైనా ప్రయోజనం ఉంటే పని చేసేందుకు సిద్ధంగా ఉంటారని, కానీ అప్పట్లో వందల మంది సలహాదారులు ఉన్నారని, కానీ వారి సలహాలు వినేందుకు జగన్ ఇష్టపడలేదని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

- భారత్ కు చెందిన 42 మంది హజ్ యాత్రికులు సజీవదహనం
- మృతుల్లో పెద్దసంఖ్యలో హైదరాబాద్ వాసులు

(సౌదీ అరేబియా,నుంచి )

భారతీయ యాత్రికులు మక్కాలో ప్రార్థనలు ముగించుకుని బస్సులో మదీనా వెళుతూ ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బస్సు అర్ధ రాత్రి 1.30 గంటల ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు - ట్యాంకర్ ఢీకొట్టుకున్న సంఘటనలో పెద్ద సంఖ్యలో యాత్రికులు చనిపోయారు. మృతుల్లో 20 మంది మహిళలు కాగా.. 11 మంది చిన్నారులు ఉన్నారు. వీరంతా మక్కా నుంచి మదీనా వెళ్తున్న భారతీయ యాత్రికులుగా తెలుస్తోంది. బదర్-మదీనా మధ్య ముఫరహత్ దగ్గర ఘటన జరిగింది. మృతుల్లో ఎక్కువమంది హైదరాబాద్ వాసులు ఉన్నారు.

**మక్కాలో ప్రార్థనలు ముగించుకుని వెళుతూ..**

సోమవారం తెల్లవారు జామున యాత్రికులు మక్కాలో ప్రార్థనలు ముగించుకుని బస్సులో మదీనా వెళుతూ ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బస్సు 1.30 గంటల ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో యాత్రికులందరూ నిద్రలో ఉన్నారు. ఎక్కువ మంది నిద్రలోనే ప్రాణాలు విడిచారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ఒకరికంటే ఎక్కువ మంది ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవటం విషాదకరం. స్థానిక మీడియా కథనాల ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. సంఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న సౌదీ సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలం దగ్గరకు చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడ్డ వారిని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించాయి. ఇండియన్ ఎంబసీ ఈ ఘటనపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. హజ్ కమిటీ, ఇండియన్ ఏంబసీ బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాయి.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని

## షేక్ హసీనాకు మరణ శిక్ష

- ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ తీర్పు
- గత ఏడాది జరిగిన అల్లర్లకు హసీనా కారణమన్నా ట్రైబ్యునల్
- నిరసనల అణిచివేతకు హసీనా ప్రభుత్వం ఫైర్‌ఆర్మ్స్, హెలికాప్టర్లు సహా మారణాయుధాలను మోహరించిందని, ఫలితంగా పెద్దఎత్తున హింస చెలరేగి, మారణహోమం జరిగిందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

(ఢాకా :నుంచి )



బంగ్లాదేశ్, నవంబర్ 17 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. ఆమెకు మరణశిక్ష విధించింది. 2024 జూలై, ఆగస్టుల్లో జరిగిన ఆందోళనల్లో 1400 మంది మృతి చెందారని, 24,000 మంది గాయపడ్డారని ఐసీటీ న్యాయమూర్తి పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వారిని చంపేయాలని ఆమె ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన అభియోగాలపై ఐసీటీ తాజా తీర్పునిచ్చింది. తీర్పు నేపథ్యంలో ఐసీటీ చుట్టూ భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు.నిరసనల అణిచివేతకు హసీనా ప్రభుత్వం ఫైర్‌ఆర్మ్స్, హెలికాప్టర్లు సహా మారణాయుధాలను మోహరించిందని, ఫలితంగా పెద్దఎత్తున హింస చెలరేగి, మారణహోమం జరిగిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. హసీనాకు, దక్షిణ ఢాకా మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య జరిగిన సంభాషణలను కూడా ఆయన చదివి వినిపించారు. ప్రజలను రజాకార్లుగా, ప్రభుత్వ వ్యతిరేకులుగా ముద్రవేసి హింసను హసీనా రెచ్చగొట్టారని, ఆమెపై అభియోగాల నిర్ధారణకు తగిన ఆధారాలున్నాయని చెప్పారు. జూలై 14న మీడియా సమావేశంలో కూడా అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని అన్నారు.విద్యార్థుల ఆందోళనతో పదవీచ్యుతురాలైన షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్ వీడి భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఒక రహస్య ప్రదేశంలో ఉంటున్నారు. తనపై తీర్పు నేపథ్యంలో కూడా... కోర్టు ఏ తీర్పునిచ్చినా తన ప్రాణం ఉన్నంతవరకూ ప్రజల కోసమే పనిచేస్తానని, దేశం కోసం తల్లిదండ్రులను పోగొట్టుకున్నానని తెలిపారు.

# భారత తయారీ రంగానికి ఊతం

- పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని బలోపేతం చేయాలి : ఏపీ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి పిలుపు




**న్యూఢిల్లీ, నవంబర్ 17 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** తయారీ రంగ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత %ఉ% సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ద్వారా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవల రంగంలో సంప్రదాయంగా బలంగా ఉన్న భారతదేశం ఇప్పుడు ప్రపంచ తయారీ విలువల గొలుసుకట్టులో తన ఉనికిని విస్తరించాలని నొక్కి చెప్పారు.

## ఢిల్లీ బ్లాస్ట్.. పాక్ కు భారత ఆర్మీ చీఫ్

# స్ట్రాంగ్ వార్నింగ్..

**న్యూఢిల్లీ, నవంబర్ 17 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు.. వారికి స్పాన్సర్ చేసే వారిని భారత్ ఒకే విధంగా చూస్తుందని తెలిపారు. టెర్రరిస్టులను ప్రోత్సహించే వారుకూడా టెర్రరిస్టులేనని స్పష్టం చేశారు. ఎలాంటి బ్లాక్ మెయిల్ వ్యవహారాలకు భారత్ భయపడదని తేల్చి చెప్పారు. ఆపరేషన్ సింధూర్ జస్ట్ ట్రైలర్ మాత్రమేనని తేల్చి చెప్పారు. పాకిస్థాన్ తో భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ. పాకిస్థాన్ కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పాకిస్థాన్ తో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్థాన్ లాంటి దేశాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాకిస్థాన్ కు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. చర్చలు, ఉగ్రవాద కార్యకలాపాలు ఒకేసారి జరగవని తెలిపారు. పాకిస్థాన్ శాంతియుత ప్రక్రియను అలవరుచుకోవాలని అందుకు భారత్ కూడా సహకరిస్తుందని స్పష్టం చేశారు."ఆపరేషన్ సింధూర్ కేవలం ట్రైలర్ మాత్రమే. ఇది 88 గంటల పాటు సాగింది. పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే ఏ క్లిష్టపరిస్థితిపైనా భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. పాకిస్థాన్ అవకాశం ఇస్తే.. సరిహద్దు దేశంతో ఎలా నడుచుకోవాలో ఆ దేశానికి వివరిస్తాం" అని భారత ఆర్మీ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ తెలిపారు. పాకిస్థాన్ లాంటి ఉగ్రవాద ప్రోత్సాహ దేశంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్.. పురోగతి, అభివృద్ధి కోసం పాటుపడుతుందని తెలిపారు. తమ దారికి అడ్డొస్తే వారిపై చర్యలు ఎలా తీసుకోవాలో తమకు తెలుసని స్పష్టంచేశారు.




# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు :మంత్రి కొలుసు పార్థసారథి




# సౌదీలో మృత్యు ఒడికి చేరిన హైదరాబాద్ నగర వాసులు

(సౌదీ అరేబియా,నుంచి )

సౌదీ అరేబియా దేశంలోని పవిత్ర ఉమ్రాకు వెళ్లిన నగరంలోని విద్యానగర్ చెందిన ఒకే కుటుంబానికి చెందిన 18 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.. విద్యానగర లోని సిపిఐ ఎంఎ మార్క్స్ భవనం పక్కన నివసించే సీరుద్దీన్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి . అతని కుటుంబ సభ్యులు ఈనెల 9వ తేదీన సౌదీ కి బయలుదేరి వెళ్లారు. నసీరుద్దీన్ (65)భార్య అత్తర్ బేగం (60 )కుమారుడు సల్లావుద్దీన్ (38) ఇతని భార్య ఫలానా( 35) వీరికి ముగ్గురు పిల్లలు. కుమారుడు జైన్, కూతుర్లు ఫరీదా, శ్రీజ ఉన్నారు. . అలాగే సల్లావుద్దీన్ పెద్ద కుమారుడు సిరాజుద్దీన్ అమెరికాలో ఉంటాడు. ఆయన భార్య సన (40) వీరికి ముగ్గురు పిల్లలు. కూతుళ్లు మెహరీన్, మోజా, కుమారుడు అజర్ లు ఉన్నారు. నజీరుద్దీన్ కు ముగ్గురు బిడ్డలు ఉన్నారు. వారు అమ్మినా బేగం, షమీనా బేగం, రిజ్వానా బేగం వెళ్లారు. అమీనా బేగం కూతురు హనీష్ ఉన్నారు. షబానా బేగం కుమారుడు జాఫర్, ఉన్నారు. రిజ్వానా బేగం పిల్లలు మరియా న(12,) సహజ (5) లు ఉమ్రా కు వెళ్లారు. మొత్తం 18 మంది ఒకేసారి మృతి చెందారు

## గిరిజ తెగలు స్వచ్ఛమైన

# మనస్సుకు, సంస్కృతికి వారసులు

## రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్




విజయవాడ, నవంబర్ 17 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా సోళ్ల బొజ్జి రెడ్డి, సభ్యులు సోమవారం ఆర్ అండ్ బీ బిల్డింగ్స్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గిరిజన సంస్కృతీ, ఆచారాలతో కూడిన అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్, శాసన సభ్యులు మిరియాల శిరీష లు హాజరయ్యారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డికి, మరియు కమిషన్ సభ్యులుగా భాద్యతలు చేపట్టిన జీ. సునీత, కే. లక్ష్మి, కే. సాయిరాం, కే. మల్లేశ్వర రావు, వెంకటప్ప లకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు. షెడ్యూల్డు కులాలు మరియు తెగల సంక్షేమానికి అన్ని విధాల చైర్మన్, సభ్యులు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన దుశ్చర్యలను, దుష్ట సంస్కృతిని గుర్తు చేసుకోవాలని అప్పుడే భవిష్యత్తులో అటువంటి దుశ్చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా కాపాడుకునే అవకాశం కలుగుతుందన్నారు.

షెడ్యూల్డు కులాలు, తెగలను మరియు వెనుకబడిన తరగతుల వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ లపై ఉందన్నారు. దాదాపు 7 శాతం జనాభా కలిగిన ఎస్టీలకి ఒక ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఉండాలని కూడా ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1999 లో ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కేంద్రం స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి షెడ్యూల్ కులాలకు ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు

## హాస్టళ్లలో ఎందుకిలా జరుగుతోంది..?

# : సీ ఎస్ విజయానంద్ ఆగ్రహం

- వార్డెన్లు ఏం చేస్తున్నారు..?
- రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు..?
- ఇలాంటి సంఘటనలు ఇకపై జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు..!
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అసంతృప్తి
- పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




**అమరావతి, నవంబర్ 17 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు..?? అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం పబ్లిక్ పర్ సెప్షన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శుచికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరా? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

# భారత తయారీ రంగానికి ఊతం

(మొదటిపేజీ తరువాయి )

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రజాస్వామ్య వినియోగదారు మార్కెట్లలో ఒకటి అని మంత్రి పేర్కొన్నారు. "పరిశ్రమ భారత్‌లోని వినియోగదారుల అవసరాలను తీర్చగలిగితే, అది స్వయంచాలకంగా ప్రపంచానికి సేవ చేయడానికి ఒక వేదికను పొందినట్లేనని అన్నారు. ఎంఎస్‌ఎంఈలు చిన్న స్థాయి నుండి మధ్య స్థాయికి, చివరికి పెద్ద సంస్థలుగా ఎదగడానికి వీలుగా ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే మా లక్ష్యం" అని ఆయన తెలిపారు.

కీలక సహకార రంగాలపై దృష్టి

ఎంఎస్‌ఎంఈ వృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించడానికి ప్రభుత్వ సంస్థలతో మరింత సన్నిహితంగా పని చేయాలని మంత్రి సీఐఐని కోరారు. ముఖ్యంగా, భారతీయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లలో ఆమోదం పొందడానికి ప్రమాణీకరణ, ధృవీకరణ పై దృష్టి పెట్టాలని, దేశవ్యాప్తంగా మరిన్ని టెస్టింగ్ మరియు ధృవీకరణ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని, అలాగే అంతర్జాతీయ అనుసరణ ప్రమాణాలపై పరిశ్రమకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి ప్రమాణాలను సమన్వయం చేయడం వలన భారతదేశ ఎగుమతి పోటీతత్వం గణనీయంగా పెరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

?"ఎఫ్‌టిఏలు (%ఖీూం% - స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు), ప్రపంచ మార్కెట్ లభ్యత అవకాశాల నుండి భారతీయ ఎంఎస్‌ఎంఈలు గరిష్ట ప్రయోజనం పొందేలా మార్గనిర్దేశం చేయాలి" అని ఆయన అన్నారు.

సాంకేతికత మరియు ప్రపంచ అనుసంధానం ?ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (%ూ×%)లో వేగంగా జరుగుతున్న సాంకేతిక పురోగతిని హైలైట్ చేస్తూ, కొత్త సాంకేతికతలు గ్లోబల్ ఇంటిగ్రేషన్‌ను మునుపెన్నడూ లేనంతగా అందుబాటులోకి తెస్తున్నాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. "ప్రపంచం చిన్నదై, మరింత అనుసంధానించబడిందని, భారతీయ వ్యవస్థాపకులను ప్రపంచ అవకాశాలకు అనుసంధానించడానికి ఎంఎస్‌ఎంఈలు సాంకేతికతను వినియోగించుకోవాలి," అని ఆయన అన్నారు.

?మరింత లోతైన సహకారం కోసం పిలుపునిస్తూ మంత్రి ఇలా అన్నారు: "భారతదేశ ఎంఎస్‌ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడానికి, దేశీయ సామర్థ్యాలను విస్తరించడానికి, ప్రపంచ విలువల గొలుసుకట్టును నిర్మించడానికి ప్రభుత్వంతో కలిసి మరింత సన్నిహితంగా పని చేయాలని నేను సీఐఐని అభ్యర్థిస్తున్నానని తెలియజేశారు. మనం కలిసి భారత పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించవచ్చని అన్నారు.

సమ్మిట్ వివరాలు

సీఐఐ 22వ గ్లోబల్ ఎంఎస్‌ఎంఈ బిజినెస్ సమ్మిట్ 2025ను నవంబర్ 17, సోమవారం నాడు న్యూఢిల్లీలోని ది లలిత్ హోటల్‌లో "స్థానికత నుండి ప్రపంచానికి: ఎంఎస్‌ఎంఈలను స్థిరమైన విలువల గొలుసుకట్టులోకి చేర్చడం" అనే థీమ్‌తో నిర్వహించింది. ఈ సమ్మిట్‌లో డిజిటలైజేషన్, ఆటోమేషన్, ఏఐ, స్మార్ట్ ఫైనాన్సింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్, గ్రీన్ ట్రాన్సిషన్ మరియు మహిళా నేతృత్వంలోని ఎంఎస్‌ఎంఈల సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంపై ప్రభావవంతమైన సెషన్లు జరిగాయి.

కెనడా హైకమిషన్ ఇన్ ఇండియా మంత్రి (కమర్షియల్) ఎడ్ జాగర్, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈఓ %ు% ఎండీ రజత్ కుమార్ సైనీ, సీఐఐ నేషనల్ ఎంఎస్‌ఎంఈ కౌన్సిల్ ఛైర్మన్ %ు% రాజ్ రతన్ గ్లోబల్ వైర్ లిమిటెడ్ సీఎండీ సునీల్ చోర్డియా, సీఐఐ నేషనల్ ఎంఎస్‌ఎంఈ కౌన్సిల్ కో-ఛైర్మన్ %ు% పోన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ ఎం పొన్నుస్వామి వంటి పలువురు ప్రముఖులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు.

## హాస్టళ్లలో ఎందుకిలా జరుగుతోంది..?

# : సీ ఎస్ విజయానంద్ ఆగ్రహం



(మొదటిపేజీ తరువాయి )

హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు. నీటి పరీక్షలకు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. హాస్టళ్ల పనితీరు ఇలాగే ఉంటే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హాస్టళ్ల పనితీరు మెరుగుపడాలని, స్వచ్ఛాంధ్ర నిధులతో అన్ని హాస్టళ్లలో ఎక్కడా కూడా మరుగుదొడ్లు, బాత్‌రూముల కొరత అనేదే లేకుండా చూడాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలన్నారు.

**డేటాలేక్ పూర్తికావడంపై సంతృప్తి**

ఆర్టీజీఎస్‌లో నిర్ణీత గడువులోపే డేటా లేక్ పనులు పూర్తి చేయడంపై విజయానంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలుంటాయని, శాఖల పనితీరు మరింత సులభతరమవుతుందన్నారు. పీపుల్స్ పర్‌సెప్షన్‌పై ఆయన సమీక్షించారు. సంతృప్తి శాతం ఓవరాల్‌గా బాగానే కొన్ని శాఖలు ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరముందన్నారు. ఏఏ జిల్లాల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏఏ అంశాల్లో సంతృప్తి శాతం తక్కువ ఉందో చూసి, దానికిగల కారణాలను విశ్లేషించి సంతృప్తి శాతం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సెక్రటరీ మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:లక్ష్యం ప్రతినిధి:** సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వైయస్ జగన్ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలని జగన్ పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ పై త్రీ టౌన్ సిఐ సాంబశివరావు చర్యలు



తెనాలి నవంబర్ 17 ( లక్ష్యం డెల్టా బ్యూరో) మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్లు, ఫుట్పాతులు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని, త్రీ టౌన్ సి.ఐ. ఎస్.సాంబశివరావు అన్నారు. సోమవారం ఓవర్ బ్రిడ్జి వద్ద నుండి అంగలకుదురు వెళ్లే ప్రధాన మార్గంలో, చోటు చేసుకున్న ఆక్రములను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై కరిముల్లా, స్టేషన్ సిబ్బంది తో విపరీతంగా ఉన్న ట్రాఫిక్ నుఆయన క్రమబద్ధీకరణ చేశారు. పౌరుల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఆటంకాలు కలిగించవద్దని, ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. సీఐ సాంబశివరావు చర్యలతో, ఒక్కసారిగా ట్రాఫిక్ అదుపులోకి వచ్చి, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలను నడిపే వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, ఆయన హెచ్చరించారు.

## గిరిజ తెగలు స్వచ్ఛమైన

# మనస్సుకు, సంస్కృతికి వారసులు

(మొదటిపేజీ తరువాయి )




చేసారన్నారు. 1947 లో స్వాతంత్రం వస్తే 1999 వరకు ఈ అంశంపై ఏ అధికార పార్టీ ఆలోచించలేదన్నారు. షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలపై జరుగుతున్న దోపిడిని ఎదుర్కోవడానికి 2003 లో 89 వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి, ఎస్టీ కమిషన్ ని ప్రత్యేకం చేసి నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ తీసుకొచ్చి ఎస్టీల మీద ఎక్కడైనా అన్యాయం జరిగినా, దోపిడి, దౌర్జన్యం జరిగినా వారి పై చర్యలు తీసుకునే బాధ్యతను ఎస్టీ కమిషన్ కు అందించారన్నారు.ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ తాను బొజ్జి రెడ్డి మంచి మిత్రులమని, ఒక రాజ్యాంగ బద్ద పదివిని బొజ్జి రెడ్డి ని వరించడం సంతోషకరమైన విషయమన్నారు. షెడ్యూల్డ్ కులాల మరియు తెగల పరిరక్షణ, హక్కుల కోసం తాము ఎన్నో పోరాటాలు చేశామని, ఎస్సీ కమిషన్ మరియు ఎస్టీ కమిషన్ సమన్వయంతో వ్యవహరిస్తేనే ఆయా కులాలు మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు.

శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డి కి మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. షెడ్యూల్డ్ తెగల పరిరక్షణకు సోళ్ల బొజ్జి రెడ్డి నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు సరైన వ్యక్తికి సరైన భాధ్యతలు అప్పగించారన్నారు. శాసనసభ సభ్యులు మిరియాల శిరీష మాట్లాడుతూ తామందరం ఇప్పటివరకు కూడా ఆదివాసీల అభివృద్ధి కోసం మాత్రమే కృషి చేస్తున్నామని ఇకపైన కూడా ఎస్టీ కమిషన్ సహాయ సహకారాలతో ఏజెన్సీ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా కార్యకమాలను చేపడతామని తెలిపారు. నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టిన బొజ్జి రెడ్డికి మరియు కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసారు.కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సెక్రటరీ చిన్నరాములు, ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బ్లాస్ట్.. పాక్ కు

# భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్..

(మొదటిపేజీ తరువాయి )



ఇక నవంబర్ 10 సాయంత్రం దిల్లీలోని ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద జరిగిన బాంబు దాడిలో 13 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది గ్గాయపడ్డారు. ఈ ఘటనను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్.ఐ.ఏ) వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి పలువురిని అరెస్ట్ చేసింది. ఇక ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీతో కలిసి ఎర్రకోట సమీపంలో కారు పేలుడుకు కుట్ర పన్నిన నిందితుడిగా భావిస్తున్న అమీర్ రషీద్ అలీని అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. తాజాగా దిల్లీ కోర్టు అలీని 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది.

# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు :మంత్రి కొలుసు పార్థసారథి




**(మొదటిపేజీ తరువాయి ) మంగళగిరి ,లక్ష్యం ప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వారిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తమ కష్టాలు తీరుతాయని స్వామి ఆశీస్సులు లభిస్తాయని నమ్మి భక్తులు కోట్లాది రూపాయల కానుకలను సమర్పిస్తారు. ఈ కానుకలు హిందూ ధర్మ వ్యాప్తికి, పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అందరూ భావిస్తారు. అయితే ఈ పవిత్ర క్షేత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కుట్రలు, దోపిడీ ప్రయత్నాలు భక్తులను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని పేర్కొన్నారు. గత పాలకుల నీచమైన పద్ధతులపై బాధ కలిగిందని తెలియజేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీటీడీలోని పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆశ్చర్యకరంగా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై 2023, ఏప్రిల్ 29 రాత్రి 11 గంటలకు నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 19/2023 కింద సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు అయినట్లు తెలిపారు. వందల కోట్ల చోరీ కేసు విషయంలో చిన్న దొంగతనాలకు కూడా పెద్ద సెక్షన్లు వేసే ప్రభుత్వం, ఈ భారీ కేసులో తగిన సెక్షన్లు నమోదు చేయకుండా వ్యవహరించడం కేసును దర్యాప్తు చేసిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ చర్యగా కాకుండా, దోపిడీ ముఠా పనిగా ఉందని ప్రశ్నించారు. సాధారణంగా చిన్న కేసుల్లో కూడా ఛార్జిషీట్ దాఖలు చేయడానికి నెలలు సమయం తీసుకునే పోలీస్ శాఖ, ఈ వంద కోట్ల ఫారిన్ కరెన్సీ చోరీ కేసులో కేవలం నెల రోజుల్లోనే (ఏప్రిల్ 29న కేసు ఫైల్ అయితే, మే 31న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ వేయడాన్ని ప్రశ్నించారు. ఇంత వేగంగా ఛార్జిషీట్ వేయడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయో ఆలోచించాలని కోరారు. అంతేకాకుండా 2023 జూన్ 1న ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టుకు వెళ్లి ఈ కేసును రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలకు, కానుకలకు సంబంధించిన కేసును రాజీ చేసుకోవడానికి సతీష్ కుమార్ లేదా వైసీపి నాయకులు ఎవరు అని మీరు ప్రశ్నించారు. ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ.14.5 కోట్లు విలువ చేసే ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లుగా చూపించి రూ.100 కోట్ల దోపిడీని మాఫీ చేయడానికి ప్రయత్నించారు. దీని వెనుక ఉన్న తతంగాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. విజిలెన్స్ రిపోర్ట్‌లు కూడా ఉన్నత అధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీ చేసుకున్నారని చెప్తున్నట్లు తెలిపారు.

ఈ కేసులో నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో వివేకానంద రెడ్డి కేసులో జరిగినట్లుగానే ఈ మరణాన్ని కూడా గుండెపోటు,ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని ఇది కూడా వాస్తవమే అని అన్నారు. సతీష్ కుమార్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్ రెడ్డి పోలీసుల కంటే ముందే ఇది ఆత్మహత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అంత ఉత్సాహం ఎందుకు చూపిస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. నాటి టీటీడీ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడటం, ఆయన చైర్మన్ అయిన నెల రోజుల్లోనే ఈ రాజీ వ్యవహారాలు జరగడంపై లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును వందల కోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన కేసుగా పరిగణించి లోతుగా దర్యాప్తు జరిపి, దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. రాజీ చేసుకున్న తీరు ఛార్జిషీట్ దాఖలు చేసిన విధానంపై విచారణ జరగాలని కోరారు. గతంలో పరిటాల హత్య కేసులోనూ, వివేకానంద రెడ్డి హత్య కేసులోనూ సాక్షులు చనిపోయారని ఇప్పుడు పరకామణి కేసులో కూడా సాక్షులు చనిపోతారేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇప్పుడు ఈ కేసులో సీబీఐ దర్యాప్తును కోరడం వెనుక కారణాలు ఏమిటని, వాస్తవాలు బయటకు రాకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం తప్పకుండా ఈ దోషులందరినీ బయటపెడుతుందని తెలిపారు. నెయ్యి వ్యవహారం, పరకామణి వ్యవహారం వంటి అనేక విషయాలను చూస్తే గత ప్రభుత్వంలోని వారికి తిరుమల పట్ల నమ్మకం, గౌరవం, భక్తిభావాలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతుందన్నారు. ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వారు కేవలం ఒక మాత్రమే భావించినట్లు అనిపిస్తుందన్నారు. మనం ఎవరమైనా సరే, ఎన్ని పాపాలు చేసినా దేవుడి దగ్గరికి వెళ్లి చెప్పుకుంటే మనశ్శాంతి లభిస్తుందని భావిస్తాం. అటువంటి పుణ్యక్షేత్రాన్ని, సంస్థను ఈ విధంగా వాడుకుంటారని ఎవరూ ఊహించలేదని పేర్కొన్నారు. వారికి టీటీడీ మీద భక్తిభావం లేకపోవడం కూడా ఇటువంటి దారుణాలకు ఒక కారణన్నారు. ఈకేసులో దోషులు ఎంతటి వారైనా సరే వారిని వదలకుండా ప్రభుత్వం చట్టబద్దంగా చర్యలు తీసుకుంటుదని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి

## ఆరు ఫిర్యాదులు: తాసిల్దార్ కిరణ్ కుమార్




మాచర్ల (లక్ష్యం న్యూస్)

స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు అందినట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 12వ వార్డులో పిచ్చి మొక్కలు తొలగించాలని, 2, పట్టణంలో 12వ వార్డులో కుక్కల బెడద అధికంగా ఉందని, 3,19 వార్డులోని పలు వీధుల్లో మున్సిపల్ అధికారులు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా 30,31 వార్డులలో తమ సొంత స్థలాన్ని పలువురు ఆక్రమణలకు పాల్పడ్డారని, ఎంతోకాలంగా తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఇటీవల ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారని తిరిగ మా భూమిని మాకు ఇప్పించవలసిందిగా ఫిర్యాదులు అందాయని అన్నారు. కలెక్టర్ కృత్తికా శుక్ల ఆదేశాలతో ప్రతివారం పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అరేయ్ అనిల్ కుమార్, వీఆర్వోలు ఆయన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు



- గిరిజనులకు సేవ చేసే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నా
- ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- ఎస్టీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సోళ్ల బొజ్జి రెడ్డి



అమరావతి, నవంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) : అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఆదివాసి కుటుంబానికి చేరేలా నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ రోడ్డు (బందరు) లోని ఆర్ అండ్ బిల్డింగ్ లో గల ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నూతన చైర్మన్ గా సోళ్ల బొజ్జి రెడ్డి, కమిషన్ సభ్యులు గా జీ. సునీత, కె. లక్ష్మి, కె. మల్లేశ్వరరావు, కె. సాయిరాము, పి. వెంకటప్ప లు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలకు సేవ చేసేందుకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గిరిజన తెగలకు సేవ చేయాలనే నా సంకల్పం నెరవేరినందుకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఆదివాసీ ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో రహదారులు, త్రాగు నీరు వంటి మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెడతానన్నారు. గిరిజనులకు సంబంధించి తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానని ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లా స్థాయి అధికారి నుండి కింది సిబ్బంది వరకు అందరు ఐ డి కార్డు వేసుకోవాలి.

- పని దినాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విజిటింగ్ అవర్స్ ఉంటుంది.
- ప్రతి కార్యాలయం లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విజిటింగ్ అవర్స్ నిర్వహించాలి.
- అధికారులు సిత్తశుద్ధి,బాధ్యతగా సంతోషంగా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,

బాపట్ల,నవంబర్ 17(లక్ష్యం న్యూస్)

రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కరోజు పర్యటన నిమిత్తం రాష్ట్ర గవర్నర్ ఆదివారం జిల్లా కు రావడం జరిగింది. గవర్నర్ పర్యటనను ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయి అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరు కూడా ఐడి కార్డ్ (గుర్తింపు కార్డు) వేసుకోవాలని,ఐ డి కార్డు ఉండడం వల్ల అధికారులను గుర్తించడం జరుగుతుందన్నారు. పని దినాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ నందు విజిటింగ్ అవర్స్ ఉంటుందని, అప్పుడు ప్రజలు గాని అధికారులు గాని వచ్చి జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలు చెప్పుకోవచ్చునని తెలిపారు. అలాగే ప్రతి కార్యాలయం లో ను ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విజిటింగ్ అవర్స్ ను నిర్వహించాలని అప్పుడు జిల్లా అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.అధికారులు అందరు సిత్తశుద్ధితో ను బాధ్యతగాను సంతోషంగా పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావు,



గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వర రావు, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా డ్వామా పిడి.విజయలక్ష్మి,డియం %ఠ% హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ పి డి రాధ మాధవి,బి సి సంక్షేమ శాఖ అధికారిణి శివలీలా,జిల్లా మార్కుఫెడ్ డి యం.కరుణశ్రీ. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





**అనకాపల్లి జిల్లా, ఆనందపురం ప్రతినిధి నవంబర్ 17::**

అనకాపల్లి జిల్లా , కె.కోటపాడు మండలం, ఆనందపురం గ్రామం లో తేది: 16/11/2025 అనగా ఆదివార%శీ% ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడమైనది. కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు మరియు ఆనందపురం గ్రామ సర్పంచ్ మరియు యూత్ కలిసి ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున , సర్పంచ్ వంటాకు అప్పాజీ, బోజ%శీ%కి సూర్యనారాయణ (నియోజక వర్గ టీ.ఎన్.టీ.యూ.సి అధ్యక్షుడు), వర్తక సంఘం అధ్యక్షులు వి.చిట్టిబాబు, కోశాధికారి అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి ఆర్.ముత్యాల నాయుడు, వంటాకు మహేష్,జి ఎస్.ఎస్.ఎన్ మూర్తి, గురు సాగర్, కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిర%శీ% లో 44 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు %ఠ% ఐ డ్రాప్స్ అందించడమైనది. అలాగే 17 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు డా. జాక్సన్, క్యాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, కర్రి కిషోర్, కర్రి గోవింద్, కర్రి శివ , వైద్య సిబ్బంది మరియు ఆనందపురం యూత్ మొ..వారు పాల్గొన్నారు.

# హిందూపురం వైసీపీ కార్యాలయం పై దాడికి బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలి



**గుంటూరు నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)**

హిందూపురంలో వైసీపీ కార్యాలయం పై దాడి, ప్రజాసంఘం పై దాడిగా మాజీ మంత్రి వైసిపి నేత అంబటి రాంబాబు అభివర్ణించారు .దానికి నైతిక బాధ్యత వహిస్తూ హిందూపురం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం లాడ్జి సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, వైసిపి నేతలు నూరు ఫాతిమా వజ్రబాబు ,అంబటి మురళీకృష్ణ తదితరులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆందోళన సాగించారు. ప్రభుత్వం పైన ,బాలకృష్ణ పైన విమర్శలు చేశామనే నెపంతో, తమ కార్యాలయం పై తెలుగుదేశం శ్రేణులు దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు .ఇదేపరిస్థితికొనసాగితే ,ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దాడులకు పూర్తి బాధ్యత బాలకృష్ణ దేనని అన్నారు .అసెంబ్లీలో సైతం ఆయన ,మద్యం తాగి తమ నేత జగన్ ను ,అలాగే హీరో చిరంజీవిని సైతం దుర్భాషలాడిన చరిత్ర ఉందన్నారు. ఈప్పటికైనా మద్యం మత్తును వీడి వైసీపీ శ్రేణులకు బాలకృష్ణ, బహిరంగ క్షమాపణలు చెప్పాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. తెలుగుదేశం దౌర్జన్యాలకు వైసీపీ లొంగదని అన్నారు. భవిష్యత్తులో వైసీపీ దే రాజ్యమని అంబటి రాంబాబు అన్నారు .ఈ విషయాన్ని టిడిపి శ్రేణులు, ముఖ్యంగా బాలకృష్ణ గుర్తుంచుకోవాలని అంబటి హెచ్చరించారు.

# అభిషేకకార్యక్రమం..



ఏలూరు, నవంబర్ 17 లక్ష్యం ప్రతినిధి: ప్రజలందరిపై ఆ పరమేశ్వరుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు పత్తేబాదలో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్ర కార్తీకమాసోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా కార్తీకమాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు కొడమంచిలి రాజశేఖర్ ఆధ్వర్యంలో రామలింగేశ్వరునికి నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొన్నారు. తొలుత వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం లభించింది. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు,,, ప్రత్యేక పూజలను నిర్వహించారు. దర్శనానంతరం ఎమ్మెల్యే చంటి, మీనా దంపతులను కార్పొరేటర్ నాయుడు పృధ్వీ శారద, క్లస్టర్ ఇంచార్జ్ సోము దంపతులు ఘనంగా సత్కరించగా,,, అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. అదేవిధంగా ఆలయాభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులు ఎంతోనిష్టతో పరమేశ్వరుడ్ని కొలుస్తారని అన్నారు. అటువంటి పూజాకార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్న ఆయన,,, ప్రజలందరిపై శివయ్య కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మరకా శివయ్య, ఈవో సతీష్ కుమార్, ధర్మకర్తలు అభిమళ్ళ శ్రీనివాస్, తాళ్ళ గంగ, నిడమర్తి శ్రీలక్ష్మి సూర్య శేషకుమారి, కాకర్ల వెంకట దుర్గ, శీలా దుర్గాప్రసాద్, కాకర్ల వెంకట దుర్గ, రామేశ్వరపు సౌజన్య, గారపాటి ఫణిరాజ్ కుమార్, మారుబారిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యత..



- ఏపీ డబ్ల్యూ జె ఏ ఫ్ వన సమారాధన పోస్టర్ ఆవిష్కరణ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్
- పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని, ఎమ్మెల్యే బడేటి.. ఫెడరేషన్ నాయకులు..

ఏలూరు నవంబర్ 17 లక్ష్యం ప్రతినిధి: జర్నలిస్ట్ ల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యతని అందు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టు బడి వున్నాయని ఏలూరు ఎం పి పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ (ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ )ఆధ్వర్యంలో ఈ నెల 23న ఏలూరు లో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన పోస్టర్ ను సోమవారం ఎంపి మహేష్ కుమార్ ఆవిష్కరించారు. అప్కాబ్ చైర్మన్, తెదేపా జిల్లాకమిటీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తదితర నాయకులు కూడా పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎం పి మాట్లాడు తూ మీడియా కు ప్రభుత్వా నికి అవినాభావ సంబంధం ఉందని ప్రభుత్వం పని తీరు పట్ల మొదట గా ప్రతి స్పందించేది మీడియా యేనని ఇద్దరూ పని చేసేది ప్రజలకోసమే నని విశ్లేషణ చేశారు.కూటమి ప్రభుత్వం పాత్రి కేయుల అభివృద్ధి ని ద్రుష్టి లో పెట్టు కునే అక్రిటి డే దషన్లు మంజూరుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని చెప్పారు.కాగా కార్యక్రమం లో భాగంగా ఏపీ డబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్షులుఎస్ డి జబీర్ మాట్లాడుతూ నిరంతరం వార్తల సేకరణ తదితర విషయాలలో తీరిక లేకుండా గడిపే పాత్రి కేయులకు అటవిడుపు గా కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసాం అని వివరించారు. ఈ నెల 23వతేదీ ఆదివారం ఏలూరు సమీపం చొదిమెళ్ల ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. జర్నలిస్ట్ లతో పాటు ఏలూరు లోని ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రాముఖులను ఆహ్వానిస్తున్న ట్టు తెలిపారు.ఈ ఆహ్వానం పై ఎంపీ మహేష్ కుమార్, అప్కాబ్ చైర్మన్ గన్ని ఎమ్మెల్యే బుజ్జి వీలుంటే తప్పక వస్తామని మీడియా అందరూ కలుస్తారని సానుకూలంగా మాట్లాడారు.కార్యక్రమం లో జర్నలిస్ట్ సంఘ ప్రతి నిధులు... పాల్గొన్నారు.

# పుస్తకానికి మస్తకానికి వారధి గ్రంథాలయాలు



తెనాలి నవంబర్17(లక్ష్యంన్యూస్) స్థానిక కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు ఆధ్వర్యం లో కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవులు దేవిశెట్టి కృష్ణారావు, జల్లి గంటయ్య,కోట లీలా కృష్ణ, విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్ పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యతను, చదువుకు ఉన్న విలువను తెలియజేసెలా కవిత్వం పాటలు,పద్యాల ద్వారా విద్యార్థులకు బోధించారు. మస్తిష్కానికి పుస్తకానికి వారధులు గ్రంథాలయాలని గ్రంథాలయ ప్రాముఖ్యతను తెలుసుకుంటూ పుస్తక పఠనం అలవాటుగా చేసుకుంటే మనలోని భావాలను కవితలు, పాటలు పద్యాల ద్వారా తెలియచేయవచ్చు అన్నారు. చదువుకుని మంచి ఉన్నత స్థానంలో ఉద్యోగాలు చేస్తున్న ఎందరో ప్రముఖులు కవులుగా రాణిస్తున్నారని తెలిపారు. భాషపై పట్టు సంపాదించాలంటే ఎక్కువగా పుస్తకాలు చదివే అలవాటు ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు సంపాదించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా జీవించాలని తన్నీరు శివశంకర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రంథాలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి, స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు, గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత అభినందించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, రఘునాథరావు, విజయ్,హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ పీలా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలలో పాల్గొన్న 48వార్డ్ కార్పొరేటర్ గంకల



- పీలా శ్రీనివాసరావు మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని గంకల

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 17** :నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం అతని నివాసం వద్ద నిర్వహించారు.కార్యక్రమంలో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్గా పీలా శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.మేయర్గా విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ దంపతులను ఆయన అభినందించారు.

# అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకం

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

బాపట్ల నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)
అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన అర్జీదారులకు రెడ్ క్రాస్, కలెక్టరేట్ ద్వారా కలిసి ఉచితంగా భోజనం అందిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 180 అర్జీలు రాగా, వారితో పాటు వచ్చిన ఇద్దరు, ముగ్గురికి భోజనం అందించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కలెక్టరేట్ నుండి అందిస్తున్న ఆర్థిక సహాయం ద్వారానే రెడ్ క్రాస్ సమస్త ఉచిత భోజనాన్ని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహిస్తున్నామన్నారు. భోజన పదార్థాలను పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా అంటూ... భోజనం చేస్తున్న అర్జీదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చాలినంత వడ్డిస్తున్నారా, అన్నం, కూరలు రుచిగా ఉంటున్నాయా... అని ఆరా తీశారు. ఏ ప్రాంతాల నుంచి అర్జీ ఇవ్వడానికి వచ్చారు అంటూ పలువురుని అడిగి తెలుసుకున్నారు. వడ్డిస్తున్న ఆహార నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. అక్షయపాత్ర నుంచి తెప్పించిన నాణ్యమైన, రుచిగల ఆహారాన్ని అర్జీదారులకు ఇస్తున్నామని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి సోమవారం 300 నుంచి 400 మంది వరకు ఉచితంగా భోజనం పెడుతున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రజల కోసం రెడ్ క్రాస్ సంస్థ ముున్ముందు ఇలానే పని చేయాలని కలెక్టర్ సూచించారు.



కడుపునిండా భోజనం పెట్టారయ్యా..
సంసోను, కారుమూరివారిపాలెం గ్రామం, చుండూరు మండలం.స్థలం సమస్య చెప్పుకోవడానికి చుండూరు నుంచి వచ్చాము. అర్జీ ఇచ్చి వెల్దామని అనుకున్నా... నాకు షుగర్ ఉంది. ఆకలి వేసి ఒళ్లంతా చెమటలు పట్టాయి. ఉచిత భోజనం ఉంది... తిని వెళ్ళండి అని రెడ్ క్రాస్ వాళ్ళు చెప్పారు. వెంటనే అక్కడికి వచ్చి అన్నం పెట్టించుకుని తిన్నాను. కడుపునిండా పెట్టారు. బాగా రుచిగా ఉంది. మీరు చల్లగా ఉండాలని కలెక్టర్ దీవించారు.

భోజనం బాగుందయ్యా..
ఏసు కుమారి చుండూరు మండలం
మా పొలం సమస్య చెప్పుకోవడానికి వచ్చాను. అర్జీ ఇచ్చాక ఇంటికి వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. హొటల్ కి వెళ్తే బోలెడని డబ్బులు అవుతాయి. ఏం చేయాలో తోచిన పరిస్థితులు. ఎక్కడ భోజనం చేయండి అని కలెక్టరేట్ సిబ్బంది చెప్పారు. భోజనం చాలా బాగుంది. రూపాయల లేకుండానే ఉచితంగా భోజనం పెట్టారు. ఇది ఎంతో బాగుంది.

చాలా రుచిగా ఉంది.
గంగాధర్, కర్లపాలెం
అర్జీ ఇవ్వడానికి వచ్చే పేదలందరికీ ఉచితంగా భోజనం పెట్టడం చాలా బాగుంది. ఉచిత ఆహారమైనప్పటికీ అన్నం కూరలు అన్ని చాలా రుచిగా ఉన్నాయి. పేదలను కనికరించడం సంతోషంగా అనిపించింది.

అన్ని ఉచితంగానే
కొప్పు వెంకటేశ్వరరావు, నగరం మండలం అర్జీ ఇవ్వడానికి వస్తే ఉచితంగానే భోజనం పెట్టారు. చాలా రుచిగా ఉంది ఇంట్లో తిన్నట్టుగానే తృప్తిగా తిన్నాను. భోజన పదార్థాలన్నీ ఉచితంగానే అందించారు. చాలా సంతోషంగా ఉంది. కలెక్టర్ గారు నూరేళ్లు చల్లగా ఉండాలి.

# సీఐ సతీష్ కుమార్ హత్యకేసును సి బి సి ఐ డి కి అప్పగించాలి:ఐక్య బీసీ సంఘాల డిమాండ్




**గుంటూరు నవంబర్ 17 (లక్ష్యం న్యూస్).** తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణి పై ఫిర్యాదు చేశారని నెపంతో ,సీఐ సతీష్ కుమార్ ను హత్య చేయడం దుర్మార్గమని ,ఏపీ కమ్మర శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు రాజవరపు ఏడుకొండలు, రాష్ట్ర రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ,బహుజన సమాజ సంఘం నేత భగత్ సింగ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నేత నరసింహారావుఅన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ర్యాలీగా గ్రీవెన్స్ దే కు చేరుకొని కలెక్టర్కు వినతి పత్రం అందించారు. పరకామణి అవినీతిపై ఫిర్యాదు చేసిన సీఐ సతీష్ కుమార్ ను ,కొన్ని అవినీతి శక్తులు, తమ బాగోతం బయటపడుతుందని నెపంతో ,సతీష్ కుమార్ ను దారుణంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి శక్తులు ఎవరో బయటికి రావాలంటే ఖచ్చితంగా కేసును సి బి సి ఐ డి కి కానీ ,సిట్టింగ్ జడ్జితో విచారణ గాని జరిపించాలని డిమాండ్ చేశారు. బిసి కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన సతీష్ కుమార్ ను అంతమొందించిన ,అగ్రకుల దోషులను, సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . భవిష్యత్తులో బీసీ వర్గాలకు చెందిన ఏ అధికారికి ఈటువంటి పరిస్థితి ఎదురు కాకుండా ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ,ఏడుకొండలు, శ్రీనివాసరావు ,భగత్ సింగ్, నరసింహారావు ఖాజావలి తదితరులు డిమాండ్ చేశారు. అప్పటివరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# “మీ డబ్బు - మీ హక్కు” గోడ పత్రిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ : విజయ క్రిష్ణన్




**అనకాపల్లి (కలెక్టరేట్ ), లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17**
మీ డబ్బు - మీ హక్కు” అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ మెడిద జాహ్నవి తో కలిసి “మీ డబ్బు %-% మీ హక్కు” గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోంద న్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రధాన ఆర్థిక సంస్థలు ు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సే బి), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ ఆర్ డి ఎ ఐ ), పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పి ఎఫ్ ఆర్ డి ఎ ), మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐ ఎఫ్ పి ఎఫ్ ఎ ) కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రారంభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి, సరైన పత్రాలతో సులభంగా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. తమ ఆర్థిక హక్కులను వినియోగించుకోండి. క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోవాలని బ్యాంక్ వినియోగదారులకు కలెక్టర్ సూచించారు.జిల్లాలో గత 10 సంత్సరాలు గా బ్యాంక్ ఖాతాలలో ఎ విధమైన ఆర్థిక లావాదేవీలు జరుపకుండా ఉన్నటువంటి ఖాతాలు మరియు ఖాతాలలో నిల్వ ఉన్న నగదు వివరాలు జిల్లాలో వ్యక్తిగత బాంక్ ఖాతాలు 31,6075, నగదు నిల్వ రూపాయలు 44.82 కోట్లు జిల్లాలో వార్తక వ్యాపార సంస్థల ఖాతాలు 11,565, నగదు నిల్వ రూ 9.32 కోట్లు జిల్లాలో వివిధ ప్రభుత్వ సంస్థల 4,611, నిల్వ నగదు రూ 3.06 కోట్లు జిల్లాలో మొత్తం బ్యాంక్ ఖాతాలు మొత్తం 33,22,251.బ్యాంక్ ఖాతాలలో నగదు నిల్వలు మొత్తం రూ 57. 29 కోట్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె సత్యనారాయణ, డి అర్యో వై. సత్యన్నారాయణ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచి దేవి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయల సమన్వయ అధికారి మంజుల వాణి, తదితరులు పాల్గొన్నారు.

# తూనికలు కొలతలు అధికారుల ఆకస్మిక తనిఖీలు

కొల్లిపర నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)



మండలంలో తూనికలు కొలతలు అధికారుల ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రజల నిత్య అవసరాలైన కూరగాయలు, పండ్లు, బేకరీలల్లో తినుబండారాలు, స్వీట్ షాపులు, బియ్యం షాపులు, పశువుల దాన, పాత ఇనుము కొనుగోలు చేసే దుకాణాలు, ఎరువులు దుకాణాలు, ఇనుప కొట్టు, రంగుల దుకాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే 100 రకాల తూనికలను (కాటా) ప్రతి షాపులలో వాడవలసి వస్తుంది తూనికలలో ఒక కేజీ బరువుకి కనీసం 100 గ్రాముల నుండి 200 గ్రాముల వరకు తేడాలు ఉండటం ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉంటారు. దీంతో ప్రజలు ఎంతో కొంత మోసపోతున్నారు. తూనికల ప్రమాణాలను తనిఖీలు చేసే అధికారులు ఈరోజు మాంసాహార దుకాణాలపై మెరుపు దాడులను చేశారు. మండలంలోని అత్తోట, మున్నంగి గ్రామాలలో మాంసం, చాపలు, రొయ్యలు, కూరగాయలు, పండ్ల దుకాణాల వద్దకు వెళ్లి కాటాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెనాలి లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శేష సాయి వివరాలు తెలియజేశారు. గుంటూరు డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ బి.వి హరిప్రసాద్ ఆదేశాల మేరకు తెనాలి లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శేష సాయి తన టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ రవికిరణ్ తో కలిసి మండల పరిధిలోని మున్నంగి, అత్తోట, కొల్లిపర్ల గ్రామాలలో దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసినట్టు తెలియజేశారు. ఈ తనిఖీలలో సకాలంలో కాటా రెన్యువల్ ముద్ర చేయించుకోనటువంటి ఐదు కాలులో తేడాలను గమనించి, ఈ 5 కాటాలను సీట్ చేసి దుకాణ దారులపై కేసులు నమోదు చేశారని తెలియజేశారు మొత్తం పది దుకాణ దారులకు 15 వేల రూపాయలు అపరాధ రుసుమును విధించినట్లు వెల్లడించారు.

మండల గ్రామాలలోని ప్రజలు తూనికలు కొలతల శాఖ పై విమర్శలు: %-% పెట్రోల్ బంకులు, వే బ్రిడ్జి కాటాలు, బేకరీలు, పాత ఇనుము కొనుగోలు చేసే దుకాణాలు, బంగారు దుకాణాలు, ఇలా ఖరీదైన దుకాణాలపై దాడులను నిర్వహించకుండా కేవలం మాంసాహార దుకాణాలు, కూరగాయల దుకాణాలు, పండ్ల దుకాణాలపై మాత్రమే దాడులు నిర్వహించడం పై లోగోట్టు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే దుకాణాల పైన దాడులు నిర్వహించడం ఏమిటని, పెద్ద పెద్ద వ్యాపారస్తులకు ఇది వర్తించదా అని గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు వాపోతున్నారు.

# మత్స్యకార విద్యార్ధినికి రూ.10,000లు

## ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే :: వాసుపల్లి గణేష్ కుమార్

– విద్యార్థులనూ ముంచేసిన చంద్రబాబు ప్రభుత్వం..

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17::**
విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో మత్స్యకార వర్గానికి చెందిన గుర్రాల జాబిలి బి ఫార్మసీ థర్డ్ ఇయర్ ఫీజు కోసం పేదల పెన్నిధి, దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.10,000లు చేయూత అందించి దాతృత్వం చాటుకున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ లు రాక కాలేజీ ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న విద్యార్థినికి వాసుపల్లి సొంత నిధులతో పదివేలు నగదు ను సోమవారం ఆశీలమెట్ట వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అందజేశారు. విద్య, వైద్యానికి నాడు డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి వేసిన పునాదిపై జననేత జగన్మోహన్ రెడ్డి పేదలకు సంపూర్ణమైన కార్పొరేటర్ విద్యా వైద్యాన్ని మరింత చేరువ చేశారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకునేందుకు ఫీజు రియంబర్స్మెంట్లు ఏడాదికి కోట్లాది రూపాయలు చెల్లించే వారన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్మెంట్లు బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులను పూర్తిగా ముంచేసారన్నారు. ప్రతిష్టాత్మకమైన 17 మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేటీకరణ చేస్తూ వైద్య విద్యను కూడా పేదలకు దూరం చేశారని వాసుపల్లి



మండిపడ్డారు. ఏ ప్రభుత్వం వచ్చినా పేదలకు నాణ్యమైన విద్య వైద్యాన్ని ఉచితంగా అందజేయాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. అంతేగాని అబద్ధాలు పెట్టుబడుల సమ్మిట్లతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే గతంలో పట్టిన గతే పడుతుందని గుర్తుంచుకోవాలని వాసుపల్లి హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే పుట్టగతులు ఉండవని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని గణేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, స్టేట్ అంగన్వాడీ జనరల్ సెక్రటరీ సలాది భాను, 33వ వార్డ్ ప్రెసిడెంట్ ముత్తబత్తుల రమేష్, జిల్లా అంగన్వాడీ ప్రెసిడెంట్ శ్రీ దేవి వర్మ, జిల్లా అంగన్వాడీ వైస్ ప్రెసిడెంట్ కొల్లి సత్యవతి, సౌత్ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ సూర్య నాయుడు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాదా, 33వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ హేమ, 33వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ బుర్రల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ లో హైవెండ్ విద్యార్థికి బంగారు పతకం

**బాపట్లనవంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభకనబరచి బంగారు పతకం సాదించాడని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు తెలిపారు.శ్రీకాకుళం లోని పాతపట్నంలోని గిరిజా సామాజిక భవనంలో ఈ నెల 11, 12,13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పఠాన్ హసన్ ఖాన్ పాల్గొని అండర్-19 విభాగంలో బంగారు పతకం సాధించాడన్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందు చేతుల మీదగా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందజేశారని సాయి




మహేంద్రబాబు వివరించారు.బంగారు పతకం సాధించిన హసన్ ఖాన్ ను,పిఈటీ బత్తుల వీరశేఖర్ ను హైవెండ్ హైస్కూల్ యాజమాన్యం ,డైరెక్టర్లు అంజనేయప్రసాద్ ,చాందిని వెంకటజ్యోతి, చైర్మన్ ఉదయచంద్రరావు,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# సీఐ సతీష్ కుమార్ హత్యకు కారుకులను కఠినంగా శిక్షించాలి

గుంటూరు నవంబర్ 17 (లక్ష్యం న్యూస్) చేసిన సీఐ సతీష్ కుమార్ ను హత్య చేయటం క్షమించరాని నేరమని కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘంపేర్కొంది .సోమవారం కలెక్టరేట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఓ బి సి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ తో పాటు పి బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.తిరుమల తిరుపతి పరకామణి అవినీతిపై ఫిర్యాదు చేసిన సీఐ సతీష్ కుమార్ ను కొన్ని అదృష్ట శక్తులు ,అవినీతి బాగోతానికి పాల్పడిన వారు సైలెంట్ గా మట్టు పెట్టడం జరిగిందన్నారు .కుమ్మరి వర్గానికి చెందిన సతీష్ కుమార్ హత్య చేయడం పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించాలన్నారు. సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని, బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకుబీసీ సంఘాలు ,ప్రజా సంఘాలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామనివరప్రసాద్, బసవేశ్వర రావు తదితరులు



హెచ్చరించారు

# అన్న క్యాంటీన్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- రుచికరమైన ఆహారాన్ని అందించాలి.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్






**విశాఖపట్నం, లక్ష్యం న్యూస్ నవంబర్ 17**

విశాఖ నగరంలో గల అన్నా క్యాంటీన్లలో పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన కేజీహెచ్ ఒ . పి. గేట్ సమీపంలోనున్న అన్నా క్యాంటీన్ ను జీవీఎంసీ నాలుగవ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా అన్న క్యాంటీన్లో భోజనం టోకెన్లు జారీ చేస్తున్న విధానాన్ని తనిఖీ చేశారు. రోజు ఉదయం ,మధ్యాహ్నం భోజనానికి ఎంతమంది అన్న క్యాంటీన్ కు వస్తున్నారని నిర్వాహకురాలని ఆరా తీయగా , ఉదయం పలహారానికి 650 మంది, మధ్యాహ్నం భోజనానికి 750 మంది వరకు వస్తున్నారని కమిషనర్ కు నిర్వాహకురాలు వివరించారు. క్యాంటీన్ అంతా పరిశీలించి,క్యాంటీన్లో పరిశుభ్రత సరిగా పాటించడం లేదని ఇకపై నిత్యం పరిసరాల పరిశుభ్రత తో పాటు క్యాంటీన్లో రుచికరమైన వేడి ఆహారాన్ని ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం ఆహారం వడ్డిస్తున్న పరిసరాలను పరిశీలించారు. భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారని, ఆహారం వేడిగా రుచిగా ఉందా అని అడగగా., ఆసుపత్రి పని మీద వచ్చామని ఆహారం వేడిగా చాలా బాగుందని కమిషనర్ కి వారు వివరించి సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యాంటీన్ పరిసరాలను పూర్తిగా ఒకసారి పరిశుభ్రపరిచి నిర్వాహకులకు అందించాలని ఇకపై నిర్వాహకులే పరిశుభ్రతను పాటించేలా చర్యలు చేపట్టాలని సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం అన్నా క్యాంటీన్ రోడ్లు లో అస్తవ్యస్తంగా ఉన్న పార్కింగ్ ను కమిషనర్ గమనించి, వాహనాలు రాకపోకలకు, పాదచారుల నడక మార్గానికి ఆటంకం కలుగుతుందని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా కే జి హెచ్ ఓపి గేట్ ప్రధాన రోడ్డులో ఉన్న వాణిజ్యసముదాయాలలో గల సెల్లార్ ఫ్లోర్లలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా ఆయా సముదాయాల యజమానులకు ఆదేశించాలని, తద్వారా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యు సి డి – ఏ పి డి పద్మావతి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి నివేశన స్థలాలకు నోచుకోని ఎస్టీలు.

## సిఐటియు నాయకులు కె.శరత్.



**బాపట్ల రూరల్ నవంబర్ 17 ( లక్ష్యం న్యూస్)**

అనాదిగా నివేషణ స్థలానికి నోచుకోని యానాదులకు వెంటనే శాశ్వత నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ నాయకుడు కె. శరత్ ఆధ్వర్యంలో సూర్యలంక తీరం వెంట నివాసాలు ఉంటున్న యానాదులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు శరత్ మాట్లాడుతూ బాపట్ల మండలం అడవి పంచాయితీ పరిధిలో సూర్యలంక తీర ప్రాంతంలో సుమారు వందేళ్ళ నుండి తాత ముత్తాతల కాలం నుండి సముద్ర జలాలను నమ్ముకుని వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్న యానాదులకు శాశ్వత నివేశన స్థలాలు లేవు. 20 కుటుంబాలు ఉపాధిలేక కొందరు పాచి పనులు, బిక్షాటన, బీచ్ లో వ్యర్థాలను ఏరుకుంటూ వాటిని అమ్మి వాటితో జీవనం సాగిస్తున్నారు. నేటికి నివాస స్థలాలు లేక సరైన ఇళ్ళు లేక తీరప్రాంతంలో చిన్న చిన్న పూరి పాకలు ఏర్పాటుచేసుకొని ఎండకి ఎండుతూ, వానికి తడుస్తూ పిల్లలు, వృద్ధులు ఇక్కడే కాల గడుపుతున్నారు. బాపట్ల తహసిల్దార్ వీరి సమస్యలపై స్పందించిన బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా వీరు నివాసాలు ఉంటున్న ప్రదేశానికి వచ్చి పరిశీలించి వెళ్లారు. అందరికీ ఈ ప్రాంతంలోనే నివేశ స్థలాలు ఇస్తామని ఇప్పుడు నివాసాలు అంటున్న స్థలాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. అనేక పర్యాయాలు ఈ సమస్యపై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అర్జీల ద్వారా విన్నవించుకున్నప్పటికి వీరి సమస్య సమస్య సమస్యగానే ఉఃదన్నారు. పర్యాటకం పేరుతో ఇప్పటికే ఉన్నచోట నుండి అధికారులు దౌర్జన్యంగా నాలుగుచోట్లకు మార్చారు. ఇప్పుడు ఉంటున్నటువంటి ప్రదేశాన్ని కూడా పర్యాటక అభివృద్ధికి 25 ఎకరాలు ఇచ్చామంటూ తక్షణమే ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారన్నారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జీవనోపాధి దృష్ట్యా జీవనోపాధి దృష్ట్యా అక్కడే నివేశన స్థలాలు ఇచ్చి పక్కాగృహాలు నిర్మించాలని కోరూతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు శరత్ చెప్పారు. కార్యక్రమంలో శీను, నాగరాజు,కోటయ్య,మేరీ, ఏసమ్మ, చామంతమ్మ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలు నిర్వీర్యం : డా. గోదా జాన్ పాల్

## ప్రతి గ్రామంలోనూ కమిటీలు ఏర్పాటు చేయాలి



**మాచర్ల: (లక్ష్యం న్యూస్) :**

ఎస్సీ వర్గీకరణ విధానం వల్ల తెలుగు రాష్ట్రాల్లోని మాలలు అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయి, నిర్వీర్యం అయ్యారని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు డా. గోదా జాన్ పాల్ అన్నారు. ఈ నేపథ్యంలో మాలలంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.మాచర్ల మండలం విజయపురిసౌత్ మాత సరోవర్‌లో ఆదివారం రాత్రి స్థానిక మాల మహానాడు కమిటీతో ఆయన ఎస్సీ వర్గీకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జాన్ పాల్ మాట్లాడుతూ... మాలల అభివృద్ధి ధ్యేయంగా మాల మహానాడు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ మాల మహానాడు నూతన కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఇందుకు ఇన్చార్జులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశం అనంతరం డా. గోదా జాన్ పాల్‌ను స్థానిక మాల మహానాడు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు, స్థానిక అధ్యక్షులు చింతమల్ల యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, ఉపాధ్యక్షులు చింతమల్ల చెన్నకేశవరావు, ట్రెజరర్ రుద్రపాటి ధనుంజయరావు, రవికుమార్, దార్ల రంజిత్ కుమార్, అందె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికి క్వింటాలు రూ. 8,110/-: రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## సీసీఐ కొనుగోలు కరపత్రాన్ని ఆవిష్కరించిన మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్

**మాచర్ల ( లక్ష్యం న్యూస్ ):**

పత్తి పంటకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 8,110/-కు కొనుగోలు చేసే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ సూచించారు. మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో మార్కెటింగ్ శాఖ కార్యదర్శి శివారెడ్డితో కలిసి పత్తి కొనుగోలుకు సంబంధించిన సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) గిట్టుబాటు కరపత్రాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సీసీఐ ద్వారా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు కొనుగోలు ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాలలో అమ్ముకోవడం ద్వారా దళారుల దోపిడీని నివారించవచ్చని




అన్నారు.

**రిజిస్ట్రేషన్ తప్పనిసరి:**

పత్తి విక్రయించాలనుకునే రైతులు ముందుగా పాటించాల్సిన విధానాలను ఆయన వివరించారు.రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్‌లు తీసుకొని, స్థానిక రైతు భరోసా కేంద్రం లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.అనంతరం, తమ మొబైల్ ఫోన్లలో కపాస్ కిసాన్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని, ఆ యాప్ ద్వారా తమకు అనుకూలమైన రోజున స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. తాము ఎంచుకున్న జిన్నింగ్ మిల్లుకు మాత్రమే పత్తిని తీసుకురావాలని, స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికే కొనుగోలు అవకాశం ఉంటుందని తాసిల్దార్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.

**కొనుగోలు కేంద్రం..**

మాచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో, దుర్గి మండలంలోని అడిగొప్పలలో గల శ్రీ లక్ష్మీ నరసింహ జిన్నింగ్ మిల్స్‌లో పత్తిని కొనుగోలు చేస్తారని, రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిరణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) అనిల్ కుమార్ సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 102 వినతుల- జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబరు 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 102 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 102 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 06, 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 10, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 15, 7వ జోనుకు 02, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఢ% అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 53, ఇంజినీరింగు విభాగమునకు



19, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 102 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా



సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం. దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నసంస్కరణలు,పారదర్శకత,ప్రమాణాలపెంపుతో

## రాష్ట్రవిద్యారంగంలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారు: ప్రత్తిపాటి

**-నాణ్యమైన విద్యాబోధనంటే పాఠశాల భవనాలకు రంగులద్దడమేనని భావించిన అజ్ఞానులు గత పాలకులు : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**

వినూత్న సంస్కరణల అమలు, పారదర్శక విధానాలు, విద్యాప్రమాణాల పెంపుతో రాష్ట్ర విద్యారంగంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారని, మెగా డీఎస్సీ నిర్వహణ, పాఠ్యాంశాల మార్పు, సాంకేతికతతో కూడిన బోధన వంటి నిర్ణయాలు ఆయన పనితీరుని ప్రజలు మెచ్చేలా చేశాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్మార్ట్ క్లాస్‌రూములు, ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడా సదుపాయాలతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పన విషయంలో లోకేశ్ రాజీలేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. గత పాలకుల అజ్ఞానం విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపిందినాడు-నేడు పేరుతో గత పాలకులు రాష్ట్ర విద్యారంగాన్ని పూర్తిగా పతనావస్థకు చేర్చారని, విద్యా ప్రమాణాలు దిగజార్చి, భావితరాల భవిష్యత్ ను చిన్నాభిన్నం చేశారని ప్రత్తిపాటి తెలిపారు.పాఠశాల భవనాలకు రంగులద్దడమే నాణ్యమైన విద్యాబోధనగా భావించిన గతపాలకుల అజ్ఞానం రాష్ట్ర




విద్యార్థుల జీవితాల్లో చిమ్మచీకట్లు నింపిందన్నారు.మౌలిక వసతుల కల్పనకు రూ. 2.10 కోట్ల నిధుల కేటాయింపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధుల కేటాయింపులో లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, దానిలోభాగంగానే చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, పట్టణంలోని గాంధీపేటలోని పాఠశాల అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో బిగ్స్ ( బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) విధానం ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి గాను, రూ.2.10 కోట్ల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పాఠశాలలల్లో కల్పించాల్సిన వసతుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడే వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తానని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలని చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్ కు ఇబ్బంది లేకుండా, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా సకాలంలో పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్ కు, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్తిపాటి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

**- పీజీఆర్ఎస్ ల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**- వివిధ సమస్యలపై 382 వినతులు సమర్పించిన ప్రజలు**

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17 :**

పీజీఆర్ఎస్ వేదికగా ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. వచ్చిన దరఖాస్తుకు మొక్కుబడిగా సమాధానం ఇచ్చి సరిపెట్టకుండా, సమస్య స్థితిగతులను తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారుడికీ తగిన విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని, సంబంధిత విభాగాధిపతి నేరుగా ఫోన్ చేసి మాట్లాడాలని చెప్పారు. సర్వే సమయంలో రెవెన్యూ అధికారులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని, తదుపరి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన అవసరమని లేదంటే ప్రజల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు వస్తూనే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల



పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు ఫిర్యాదులను పరిష్కరించాలని, ఉద్దేశపూర్వక కాలయాపన, నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో మరింత నాణ్యత పెరిగేలా ప్రతి బుధవారం రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ అధికారులు ఆన్లైన్ ద్వారా నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం కావాలని కలెక్టర్ నిర్దేశించారు.

వివిధ సమస్యలపై 382 వినతులుసోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో వివిధ సమస్యలకు సంబంధించిన అంశాలపై ప్రజలు 382 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ 140, జీవీఎంసీకి సంబంధించినవి 98, పోలీస్ విభాగానికి చెందినవి 38, ఇతర విభాగాలకు చెందినవి 106 ఉన్నాయి. కలెక్టర్, జేసీలతో పాటు డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, ఏసీపీ ధనుంజయ రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.




# మున్సిపల్ గ్రీవెన్స్ కు 5 అర్జీలు



తెనాలి నవంబరు17(లక్ష్యంన్యూస్) స్థానిక మున్సిపల్ కార్యలయం లో సోమవారం జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార కార్యక్రమాని మొత్తం 5అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4అర్జీలు,టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి1అర్జీ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ విభాగములో కొత్త కాలువలు నిర్మాణం చేయుట,రోడ్లు మరమత్తులు, కొత్త పైపు లైన్ వేసి మంచి నీరు సరఫరా చేయాలని, ఉడా కాలనీ లో ఆట స్థలము ఏర్పాటు చేయుట , టౌన్ ప్లానింగ్ విభాగము లో సర్వే చేయించుట వంటి పిర్యాదు లు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పంపించి వీలైనంత త్వరలో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎం.ఈ. పి. శ్రీకాంత్, మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ఆర్వో రాంప్రసాద్, పలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా

# రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు : ప్రత్తిపాటి





**-మంత్రి లోకేశ్ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు**
**-కాపు, బలిజ, తూర్పుకాపు, వర్గీయుల ఆత్మీయ సమావేశం, వనభోజనాల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**

విశిష్టమైన, పరమ పవిత్రమైన కార్తీక మాసంలో అందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా, కలిసి మెలిసి ఉండటమనేది వనభోజనాల్లోనే సాధ్యమవుతుందని, కూటమిప్రభుత్వ ఏడాదిన్నర పాలన రాష్ట్ర భవిష్యత్ కు గట్టి పునాది వేసిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పురుషోత్తమపట్నంలో ఏర్పాటు చేసిన కాపు, బలిజ, తూర్పుకాపు వర్గీయుల ఆత్మీయ సమావేశం.. వనభోజనాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. తొలుత ప్రాంగణంలో ప్రతిష్టించిన శివలింగానికి పూజలు నిర్వహించి, దీపారాధన చేసిన అనంతరం కాపు సోదరుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు**

కల్మషం లేని స్వచ్ఛమైన మనసున్న కాపు సోదరులు అంతా ఈ పర్వదినాన ఒకచోట చేరి సంతోషంగా వనభోజనాల్లో పాల్గొనడం చూస్తుంటే ఎంతో సంతోషం కలుగుతోందని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిరథాన్ని పరుగులు పెట్టిస్తుంటే, మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనలతో కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడన్నా రు. వారి ముగ్గురి ఆలోచనలు, ఆశయాలు ఎప్పుడూ రాష్ట్ర ప్రగతి, ప్రజల యోగ క్షేమాలు, సంతోషమే లక్ష్యంగా ఉంటాయన్నారు. విశాఖ సీఐఐ సమ్మిట్ విజయవంతం రాష్ట్రాన్ని పారిశ్రామికంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగాను అభివృద్ధి చేస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. వనభోజనాల కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, షేక్ జమాల్ భాషా, షేక్ అబ్దుల్ కుమీర్, బత్తినేని శ్రీనివాసరావు, అచ్చుకోల భాస్కర్ రావు, దేవిశెట్టి అయ్యప్ప, తోట బ్రహ్మస్వాములు, తోట సత్యం, తోట శ్రీనివాసరావు, తెల్లప్రోలు రామ్మూర్తి, బైరా శ్రీనివాసరావు, నాగబాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొలకలూరు పంచాయతీ నిధుల

# దుర్వినియోగం పై విచారణ జరిపించండి



గుంటూరు నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)

.తెనాలి నియోజకవర్గం కొలకలూరులో పంచాయతీ నిధుల దుర్వినియోగానికి కారణమైన సర్పంచ్ పైన, గుంటూరుకు చెందిన కృష్ణమోహన్ అనే వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకొని బకాయి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ, కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది.కొలకలూరు గ్రామానికి చెందిన పలువురు బాధితులు ,కార్మికులు ధర్నాలో పాల్గొని తమ సమస్యలను మీడియాకు విన్నవించారు. 2022లో డయోరియా ప్రబలినప్పుడు, పంచాయతీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టారన్నారు. ముఖ్యంగా సురక్షిత మంచినీటి సరఫరాకు వాహనాలను సమకూర్చడం జరిగిందన్నారు. అలాగే మంచి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం నుండి పంచాయతీకి నిధులు మంజూరయ్యాయి అన్నారు అయితే ఆ నిధులను పంచాయితీ సర్పంచ్ గాని గుంటూరు కు చెందిన కృష్ణమోహన్ అనే కాంట్రాక్టర్ గాని పనులు చేసిన కార్మికులకు డబ్బు ఇవ్వకుండా, నిధులు వాళ్ళు మింగేసి తమకు మొండి చెయ్య చూపారని అన్నారు. ఇదే విషయాన్ని కలెక్టరేట్లో ఫిర్యాదు చేస్తే విచారణ కమిటీ నియమించారని అన్నారు .అయినా ఇప్పటికీ తేల లేదన్నారు.ఈప్పటికైనా వారిపై చర్యలు తీసుకొని, తమ బకాయిలు మంజూరు చేయించాలని బాధితులు డిమాండ్ చేశారు.

## కార్యకర్తల్నికన్నబిడ్డలకంటేమిన్నగాఅభిమానించి,

# ఆదరించేది‘తెలుగుదేశం’ఒక్కటే: ప్రత్తిపాటి

**- యువనేత లోకేశ్ నాయకత్వం పార్టీ సైనికుల్లో చెరిగిపోని నమ్మకం, భద్రత, ప్రోత్సాహాన్ని నింపాయి.**
**-చంద్రబాబు నాయకత్వబలం పార్టీని దేశ రాజకీయాల్లో ఉన్నతస్థానంలో నిలిపింది.**
**- రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబసభ్యులకు చంద్రన్నబీమా ఆర్థికసాయం చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**

కార్యకర్తల పార్టీగా పేరున్న తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ విపత్తుల్ని తట్టుకొని నిలిచిందని, స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన ముహూర్తబలం.. చంద్రబాబు నాయకత్వబలం దేశ రాజకీయరంగంలో టీడీపీని ఉన్నతస్థానంలో నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాల ఇళ్లకు వెళ్లి, పార్టీ నుంచి మంజూరైన రూ.5లక్షల చంద్రన్నబీమా నగదు చెక్కుల్ని మృతుల భార్యాపిల్లలకు అందించారు. తొలుత పట్టణంలోని సుబ్బయ్య తోట వాస్తవ్యులు, ఇటీవల మరణించిన మద్ది శివశంకర్ గుప్తా ఇంటికివెళ్లిన ప్రత్తిపాటి, కుటుంబసభ్యుల్ని పరామర్శించి, శివశంకర్ సతీమణి శ్రీమతి కన్యాకుమారికి రూ.5లక్షల బీమా సొమ్ము చెక్కును అందించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన నల్లజాల రామకోటేశ్వరరావు సతీమణి శ్రీమతి శ్రీలక్ష్మికి చంద్రన్న బీమా సొమ్ము చెక్కును అందించిన ప్రత్తిపాటి. కుటుంబానికి అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలు,



కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**టీడీపీ సభ్యత్వం .. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తం.**

టీడీపీ సభ్యత్వం అంటే కేవలం గుర్తింపు కాదని, పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తమని ప్రత్తిపాటి చెప్పారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను అదుకోవడం, అండగా నిలవడంలో టీడీపీ నాయకత్వాన్ని మించిన నాయకత్వం మరోటి లేదన్నారు. కార్యకర్తల్ని కన్నబిడ్డల కంటే మిన్నగా ఆదరించి, అభిమానించే అధినాయకత్వం టీడీపీకి ఉండటం అందరం గర్వించాల్సిన అంశమన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ అటుపార్టీలో, ఇటు ప్రభుత్వంలో వినూత్న కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఆయన నాయకత్వం పార్టీ కేడర్ లో ఒక భద్రత, భరోసాతో పాటు... చెరిగిపోని నమ్మకాన్ని, ప్రోత్సాహాన్ని అందించిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తుపాకుల అప్పారావు, షేక్ జమాల్ భాషా, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

## వడ్డెర్లకు మద్దతుగా

# జాతీయ వడ్డెర సంఘం నాయకులు



**యడ్లపాడు నవంబర్ 17 లక్ష్యం న్యూస్**

గ్రామంలో వడ్డెర సామాజిక వర్గంపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు జాతీయ వడ్డెర సంఘం నాయకులు హైదరాబాద్ నుండి బయలుదేరారు. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలపడం, వారికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడటం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.ఈ బృందంలో సంఘం కీలక నాయకులు ఉన్నారు. జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ , రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్ నేతృత్వం వహిస్తున్నారు. వారితో పాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి, జాతీయ కోశాధికారి బత్తుల లక్ష్మీకాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి బాకారం రాజు, రంగారెడ్డి అధ్యక్షులు ముద్దంగుల ఆంజనేయులు పాలుపంచుకున్నారు.అదే విధంగా, అధ్యక్షులు పీట్ల మల్లేష్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు దండుగల స్వామి, దండుగుల లక్ష్మీనారాయణ, వరికుప్పల ఆనంద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఈ పోరాటంలో భాగమయ్యారు. ఎడ్లపాడులో వడ్డెర్లపై జరుగుతున్న దాడులు, అన్యాయాలను తీవ్రంగా ఖండించిన నాయకులు, దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటన ద్వారా స్థానిక వడ్డెర కుటుంబాలకు ధైర్యం కల్పించి, అన్యాయాలపై సంఘటితంగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు.

## జిల్లా కలెక్టర్, జేసీలకు

# రెవెన్యూ అసోసియేషన్ సత్కారం




దీఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సును విజయవంతంగా నిర్వహించటంలో కీలకపాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ లను జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలు కప్పి సన్మానం చేశారు. అందరినీ సరైన దిశలో నడిపిస్తూ సదస్సును విజయవంతగా నిర్వహించారని, మిగిలిన జిల్లా అధికారులకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచారని ప్రతినిధులు కొనియాడారు. సత్కార సమయంలో పీజీఆర్ఎస్ కు విచ్చేసిన అధికారులంతా కరతాళ ధ్వనులతో కలెక్టర్, జేసీలను అభినందించారు. రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర క్రీడా కార్యదర్శి రాజేంద్ర వర్మ, జిల్లా అధ్యక్షుడు ఎస్.ఏ. త్రినాధరావు, జిల్లా కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఏవో బి. రాణి, డీటీలు యోగి, రవి ప్రకాశ్, కిశోర్, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ అన్సరియా



గుంటూరు నవంబర్ 17 (లక్ష్యం న్యూస్).వివిధ వ్యక్తిగత ,భూ, రెవెన్యూ సంబంధమైన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం జిల్లా నలుమూలల నుండి బాధితులు విచ్చేశారు. తమ తమ సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు విన్నవించారు. గ్రామ మండల స్థాయిలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు .పాత గుంటూరు కు చెందిన మోతుకూరి మాధవరావు గత నెలలో, కరెంటు షాక్ కు గురై మృతి చెందాడని రజకజన



సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు చెప్పార. సోమవారం మాధవరావు కుటుంబానికి పరిహారం, భీమా కోరుతూ ఆయన కుటుంబీకులతో కలిసి కలెక్టర్కు వినతి పత్రం అందించారు. అలాగే కృష్ణ బాబు కాలనీకి చెందిన గౌరీ అనే మహిళ ,రేఖ అనే యువతీతో కలిసి కలెక్టర్ను కలిశారు .దుకాణం వద్ద తనను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని రేఖ కలెక్టర్ ను అభ్యర్థించారు.నల్లపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎస్సై పట్టించుకోలేదని, చివరికి సీఐ తప్పుడు కేసుగా చెప్పి తమను తిప్పి పంపారని ,వాపోయారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు మాట్లాడుతూ అంబేద్కర్ భవన్లో నాగార్జున స్టడీ సర్కిల్ ను పునరుద్ధరించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. అలాగే రైతు సంఘం నేత గనిరాజు మాట్లాడుతూ ఇటీవల తుఫానుకు సర్వం ధాన్యం కోల్పోయిన రైతాంగానికి సత్వరమే పూర్తి పరిహారం అందించాలని కోరారు.



# నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి నవంబరు17 (లక్ష్యంన్యూస్)33 కె.వి. సిసిఎల్ ఫీడర్, 11.కె.వి.లైన్ లు మరమత్తులు,లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించు పనులు జరుగుతున్న కారణంగా తెనాలి టౌన్ లో సుల్తానాబాద్, వడ్డెర కాలనీ ఆలపాటి నగర్, సరళానగర్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని,విద్యుత్ వినియోగదారులు గమనించి డిపార్టుమెంటు సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పిల్లలను ఎలా దత్తత తీసుకోవాలి అనే అంశంపై అవగాహన సదస్సు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి,బాలల సంరక్షణ అధికారి ప్రశాంత్





**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**పల్నాడు జిల్లా నరసరావుపేట డిఎంహెచ్వో కార్యాలయంలో మీటింగ్ హాల్ నందు దత్తత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి మాట్లాడుతూ పిల్లలు లేని భార్య భర్తలకు చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం అనేది మహిళా శిశు సంక్షేమ ద్వారా జరుగుతుంది అన్నారు. ఎవ్వరు కూడా అక్రమమైన దత్తత తీసుకోవడము అనేది చట్టరిత్యా నేరమని, తెలియచేసియున్నారు. ఎవరైనా పిల్లలు కావాలి అంటే జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించవలసినదిగా కోరారు. ప్రత్యేక దత్తత సంస్థ మేనేజర్ ఎం.కుమారి మాట్లాడుతూ దత్తత తీసుకునే ప్రక్రియలో ఏడు దశలు ఉంటాయని వాటి గురించి వివరించియున్నారు. బాలల సంరక్షణ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలు వద్దు అనుకుంటే చెత్త కుప్పలో గాని, బయట ప్రదేశాలలో గాని వదలి పెట్టకుండా ప్రభుత్వం వారు బస్టాండులో ఏర్పాటు చేసిన క్లాడిల్ బేబీ పాయింట్ (ఊయల) వదిలి వేయాలని లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్ కి కాల్ చేయాలని తెలియచెసియున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, హెల్త్ డిపార్ట్మెంట్ రాజేశ్వరి,సూపర్వైజర్ కరీముల్లా, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి, బాలల సంరక్షణ అధికారి పై ప్రశాంత్ కుమార్ ప్రత్యేక దత్తత సంస్థ మేనేజర్ ఎం.కుమారి, 86 మంది ఆశా కార్యకర్తలు, హెచ్ ఈ ఓ %-%2, ఎం పి హెచ్ %-%1, మరియు ఐసిడియస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్, రాజా రమేష్, చరణ్ తేజ



**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**

జనసేన పార్టీ యువ నాయకులు రామిశెట్టి రవితేజ వివాహం చిలకలూరిపేట పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్, జనసేన పార్టీ యువనేత మండలనేని చరణ్ తేజహాజరై నూతన వధూవరులు రవితేజ - దివ్యశ్రీ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ వేడుకలో వారివెంట జనసేన పార్టీపట్టణఅధ్యక్షులుషేక్ మునీర్,కాకుమాను వెంకట్, జల్లెడ గణేష్ తదితరులున్నారు

# గోపాలపట్నం 92 వార్డ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC) లో ఉచిత సదరం (లోకో మోటర్) హెల్త్ క్యాంపను ప్రారంభించిన ఎమ్మెల్యే :పి.గణబాబు







**గోపాలపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17::**
పశ్చిమ నియోజకవర్గం లో గోపాలపట్నం 92 వార్డులో 30 పడగలు హాస్పిటల్ లో సదరం క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే పి.గణబాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ25.04.2025 కలెక్టరేట్ విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో విశాఖ జిల్లాలో పేద వికలాంగులు అసౌకర్యానికి గురవుతున్నారని సాదరం శిబిరాలను గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, విమ్స్ హాస్పిటల్స్ లొ సదరు క్యాంప్ సేవలు మంజూరు చేయాలని కోరగా. సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ 27.5.2025 న సదరపు స్లాట్లను విడుదల చేస్తూ ఆదేశించారు. లిత ద్వారా గోపాలపట్నం 30 పడకల ఆసుపత్రిలో సదరన్ క్యాంపు లు ప్రారంభించాడం జరిగింది.ఈ అవకాశాన్ని చుట్టుపక్క ప్రాంతాల వారు ఆర్థోపెడిక్ ఎముక సమస్యలతో బాధపడుతూ పెన్షన్ కోసంఎదురుచూసేవారు వారి వార్డు సచివాలయాల్లో మీ యొక్క సదరం స్లాట్ బుక్ చేసుకొని ఆ స్లాట్ ద్వారా ఇక్కడ సదరం సేవలు, సర్టిఫికెట్ పొందగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గున్న 56 వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్,ఆర్థోపెడిక్ డాక్టర్ బంగారు రాజు , సూపరింటెండెంట్ సుజాత,కూటమి నేతలు , హాస్పిటల్ డైరెక్టర్లు మొదలగున్నవారు పాల్గొన్నారు.

# నవంబరు 25న 4వ జోన్ లో బహిరంగ వేలం నిర్వహణ

## -4వ జోనల్ కమిషనర్::ఎమ్ .మల్లయ్య నాయుడు



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబరు 17:**
మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పల వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీ కాంటీన్ నకు లీజు గజెటు నోటిఫికేషన్ నెంబర్ 07/2024 నందలి నిబంధనల ప్రకారం అత్యవసర పార్ట్ నోటీసు 07.03.2025 ద్వారా ఇచ్చిన షరతులకు లోబడి అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పరిమితికి గుత్తకిచ్చుటకుగాను నవంబరు 25న తేది ఉ.గం.11.00 లకు జోన్–4 సూర్య బాగ్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.
అలాగే జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డ్రైన్ ట్యాంక్ వాణిజ్య సముదాయము(గ్రౌండ్ ఫ్లోర్) , షాప్ లు 8,9,10,11(ఎస్.సి), 12, 13(పి.హెచ్) %ఎ% 15(ఎస్.సి), (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్),
- డ్రైన్ ట్యాంక్ వాణిజ్య సముదాయము(మొదటి అంతస్తు) షాప్ లు 2(ఎస్.సి), 3,4,5,6,7,8,9,10,11(ఎస్.సి), 12,13(పి.హెచ్),14(ఎస్.టీ),15(ఎస్.సి) (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్),
- జగదాంబ వాణిజ్య సముదాయము షాప్ లు 3,5(పి.హెచ్),11,12,14%ఎ%13(ఎస్.టీ) (వార్డు నెం.31),
- పాత బస్ స్టాండ్ ఫేస్–%××% దుకాణములు 1,2,3(పి.హెచ్),4,5,6, 7(ఎస్.సి), 8, 9(ఎస్.టీ), 10,11, 12(ఎస్.సి),13,14 (వార్డు నెం.35),
- పాత బస్ స్టాండ్ ఫేస్–%×% దుకాణాము 5(ఎస్.సి) (వార్డు నెం.35),
- పద్మనగర్ వాణిజ్య సముదాయము 3, 4(ఎస్.సి), 6,7,11,12(ఎస్.సి) %ఎ% 8(ఎస్.సి) (వార్డు నెం.39, లక్ష్మీటాకీస్ దగ్గర),
- సూర్యబాగ్ వాణిజ్య సముదాయము 8(ఎస్.సి) (గ్రౌండ్ ఫ్లోర్), 9(ఫస్ట్ ఫ్లోర్) (వార్డు నెం.31, నియర్ జివిఎంసి జోనల్–4 ఆఫీసు),
- టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము 17(ఎస్ సి), 18,21,33,37,39(ఎస్.టీ),46(ఎస్.సి),51(ఎస్. టీ) (వార్డు నెం.31),
- అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము 2(ఎస్. సి), 3(ఎస్. సి) (వార్డు నెం.29),
- జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్ (వార్డు నెం.28),
- రెల్లి వీధిలోని అంబేద్కర్ కళ్యాణ మండపం (వార్డు నెం.37),
- రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లను 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 25-11-2025 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు.సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవుడైన శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకున్న:

## బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ దంపతులు




**సింహాచలం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17::**
ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవుడైన సింహాచలం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు.దంపతులు ఆలయానికి విచ్చేయగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ప్రధాన అర్చకులు మరియు వేద పండితులు నాదస్వర, వేదమంత్రాలతో దంపతులకు స్వాగతం అందించారు.ముందుగా మాధవ్ దంపతులు స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని అనంతరం స్వామివారి దివ్యదర్శనం చేసుకున్నారు.తర్వాత వేద పండితులు వేద గోష్ఠి మధ్య ప్రత్యేక వేద ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు .

## కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం

# నిత్య అన్నదానానికి రూ.2.11 లక్షల విరాళం

**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు కార్యాలయంలో 25వ వార్డుకు చెందిన పొందూరి సాంబశివరావు, పొందూరి రామారావు, పొందూరి వెంకట రమణమ్మలు కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.2,11,000 విరాళం సోమవారం అందజేశారు. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో కోటప్పకొండ ఈవోకు అందజేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కావూరి శ్రీనివాసరావు, 25వ వార్డు ప్రెసిడెంట్ బుడపాటి బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జష్టి బాబు, ఈదర శ్రీనివాసరావు, హనుమంతరావు పాల్గొన్నారు.





# డ్రంకన్ డ్రైవ్ కేసులో నిందితుడికి 7రోజులు జైలు శిక్ష

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

**విజయనగరం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17 ::**
విజయనగరం జిల్లా జామి పోలీసు స్టేషను పరిధిలో మద్యం సేవించి ఆటో నడిపి, జామి పోలీసులకు పట్టుబడిన నిందితుడు ముకుందపురం గ్రామం, వేపాడ మండలంకు చెందిన జామి స్వామి నాయుడుకు ఎస్.కోట స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గండి అప్పల నాయుడు 7 రోజుల జైలు శిక్ష విధించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నవంబరు 17 న తెలిపారు.వివరాల్లోకి వెళ్తా... జామి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నవంబరు 17న జామిలో వినాయక గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ముకుందపురం గ్రామం, వేపాడ మండలంకు చెందిన జామి స్వామి నాయుడు మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారన్నారు. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయగా, సదరు వాహన దారుడు మద్యం సేవించి ఉన్నట్లుగా నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసారన్నారు. సదరు వ్యక్తిని జామి పోలీసులు నవంబరు 17న స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, ఎస్.కోట వారి వద్ద హాజరుపర్చారన్నారు. స్పెషల్ జ్యుడియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గండి అప్పలనాయుడు నిందితుడు జామి స్వామి నాయుడుకు 7 రోజులు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నందున ఈ తరహా నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు.




# ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు

## విజయనగరం జిల్లా ఎస్పీ:ఎ.ఆర్.దామోదర్

– సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

**విజయనగరం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17::**
ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ నవంబరు 17, సోమవారం నాడు విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీగారు వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశించారు.పి.జి.ఆర్.ఎస్ లో ఫిర్యాదు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు విచ్చేసిన ఒక వృద్ధునితో జిల్లా ఎస్పీ ఆప్యాయంగా మాట్లాడి, కుశల ప్రశ్నలు వేసి, అతడి ఆరోగ్య స్థితి, జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 29 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబంధించినవి 6, మోసాలకు పాల్పడినట్లు 3, నగదు వ్యవహారాలకు సంబంధించి 1, ఇతర అంశాలకు సంబంధించినవి 8 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి ఎస్ఐలు రాజేష్, ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.





# వ్యసనాలపై అవగాహన సదస్సు

## వ్యసనం పై పోరాడండి మీ భవిష్యత్తును నిర్మించుకోండి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామంలో ఎం ఏ ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ తరపున కేసనపల్లి గ్రామం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నందు గ్రామ ప్రజల్లో వ్యసనాలపై అవగాహన కల్పించడం, యువతలో ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేయడం లక్ష్యంగా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్.రజిని, ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాద్ రావు తన ప్రసంగంలో యువతలో పెరుగుతున్న వ్యసనాల సమస్యలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు మధ్య వ్యసనం, పొగతాగడం, మానసిక వ్యసనాలు వంటి వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు."వ్యసనం ఒక వ్యక్తినే కాకుండా ఒక కుటుంబాన్నీ, సమాజాన్నీ ప్రభావితం చేస్తుంది" అని ముఖ్యంగా పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రజిని మాట్లాడుతూ వ్యసనంతో పోరాడండి – మీ భవిష్యత్తును నిర్మించుకోండి, యువత తమ లక్ష్యాలను చేరుకోవాలంటే ఆరోగ్యకరమైన మనసు మరియు శరీరం అత్యంత కీలకమని, అందుకు వ్యసనాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు మరియు గ్రామ యువతకు సందేశం ఇచ్చారు. తర్వాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రబోధ యాత్ర అవగాహన ర్యాలీ నిర్వహించి, మాదకద్రవ్యాలకు నో చెప్పండి,ఆరోగ్యకరమైన యువత ఆరోగ్యకరమైన దేశం" వంటి నినాదాలతో గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు,హెల్త్ అవగాహన సెషన్లు నిర్వహించబడాయి. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు కార్యక్రమానికి మంచి స్పందన చూపి, వ్యసనాల నివారణపై ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. సమాజానికి సేవ చేయడంలో %చీూ% వాలంటీర్ల పాత్రను అతిథులు ప్రశంసించారు. కార్యక్రమం చివరగా అతిథులు మరియు వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ మొదటి రోజు ప్రత్యేక శిబిర కార్యక్రమం విజయవంతంగా ముగిసింది అని తెలిపారు.






# పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల. జైలు, జరిమాన

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17::**
విజయనగరం జిల్లా మహిళా పోలీసు స్టేషను 2024సం.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు కొత్త వెలగాడ గ్రామం, గంట్యాడ మండలంకు చెందిన అద్దూరి చంద్రరావు, (54 సం.లు)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కె. నాగమణి గారు 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,500/– లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నవంబర్ 17న తీర్పు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, కొత్త వెలగాడ గ్రామంలో నివాసం ఉంటున్న నిందితుడు అద్దూరి చంద్రరావు, (54సం.లు) తే. 21-05-2024 దిన అదే గ్రామంలో వేసవి సెలవులకు తాత ఇంటికి వచ్చిన ఒక మైనరు బాలిక (12 సం.లు)ను ఇంట్లో ఎవరులేని సమయంలో లైంగిక అఘాయిత్యానికి పాల్పడి నట్లుగా మైనరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి మహిళా పోలీసు స్టేషను ఎస్ఐ కె.టి.ఆర్. లక్ష్మి తే. 21-05-2024 దిన పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ డి.విశ్వనాథ్ కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనంతరం డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.నిందితుడు అద్దూరి చంద్రరావు, (54సం.లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 2,500/–లు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం. ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ. ఇ.నరసింహ మూర్తి, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు జి.సూరపు నాయుడు, స్పెషల్ పిపి ఎం.ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.



# పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలే లక్ష్యం..

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**– విశాఖ CII సదస్సు సూపర్ హిట్.**
**–చంద్రబాబు గారిపై నమ్మకంతో వస్తున్న పారిశ్రామికవేత్తలు.**
**–13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డు.**
**–భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు.**
**–ఏలూరుకు పరిశ్రమల రాకతో జిల్లాలో అభివృద్ధి పరుగులు.**



**ఏలూరు, నవంబర్ 17 లక్ష్యం ప్రతినిధి:** రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పేరే ఒక బ్రాండ్ అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు లతో కలిసి మీడియాతో మాట్లాడిన ఎంపీ.. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకం, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ గారి కృషితోనే విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో 13.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదిరాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు దేశంలోనే మెరుగైన గమ్య స్థానాల్లో ఒకటిగా ఏపీ నిలబడుతోందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్ల హైదరాబాద్ ఏవిధంగా అభివృద్ధి చెందిందో అందరం చూశామని, అదేవిధంగా ఇప్పుడు?ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు తీసుకువస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.?కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 18 నెలల కాలంలో మొత్తంగా 23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదని, రిలయన్స్, మిట్టల్, గూగుల్, బ్రూక్ ఫీల్డ్ వంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఈరోజు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి గ్రోత్ ఇంజన్ గా ఏపీ నిలవబోతోందన్నారు ఏలూరు ఎంపీ. అలాగే ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే ఐదు పరిశ్రమలకు శంకుస్థాపన జరగ్గా, రాబోయే రోజుల్లో మరో నాలుగు పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే తాను పరిశ్రమలు, ఉపాధిపై దృష్టి పెట్టానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విశాఖ భాగస్వామ్య సదస్సులో వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, విమానయాన, ఇతర రంగాల్లో దాదాపు 13.25 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటి వల్ల 14 లక్షల పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వటానికి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదే వేగం కొనసాగితే అతికొద్ది కాలంలోనే దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందనటంలో సందేహం లేదు. ఉద్యోగాల కోసం మన యువత ఇతర దేశాలకు వెళ్లటం కాదని, ఇతర దేశాల నుంచి ఏపీకి ఉద్యోగాల కోసం వచ్చే పరిస్థితి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క %మీఖ% కుదిరిన దాఖలాలులుగాని, ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలుగాని లేవన్నారు. మంత్రి నారా లోకేష్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మార్చారని, వేగంగా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం, రియల్ టైం అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తుండటంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. రాష్ట్రంతో పాటు, ఏలూరు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

# పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్

**– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 111 ఫిర్యాదులు అందుకున్నారు**
**– ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు**



**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::** దాచేపల్లి పట్టణమునకు చెందిన ఒక స్త్రీ టైలరింగ్ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు, తన పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అదే ఊరికి చెందిన ఇద్దరి ఆడవారి వద్ద 25,000/- రూపాయలు, మరియు 2,50,000/- రూపాయలు రెండు రూపాయల వడ్డీకి తీసుకున్నట్లు, డబ్బులు తీసుకున్న తర్వాత వారిరువురు రెండు రూపాయలు వడ్డీ కాదని ఒకరు పది రూపాయలు వడ్డీ అని, మరొకరు 15 రూపాయలు వడ్డీ అని చెప్పగా ఫిర్యాది గత్యంతరం లేక ఒప్పుకున్నట్లు, వారిరువురికి వారు చెప్పిన వడ్డీ ప్రకారం వడ్డీ చెల్లిస్తున్నట్లు, ఫిర్యాది ఆర్థిక పరిస్థితి బాగోలేక ఒక నెల వడ్డీ కట్టలేక పోతే ఇంటి మీదకు వచ్చి తిట్టి డబ్బులు కట్టండి అని దాడి చేసినట్లు,దాడి తరువాత పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోగా ఫిర్యాది ని మరియు ఇద్దరు మహిళలను మందలించి పంపినట్లు, టైలరింగ్ కు సంబంధించిన లైనింగ్ లు,ఫాల్స్ తీసుకోవడానికి బజారుకు వెళుతున్నప్పుడల్లా వారిరువురు నోటికి వచ్చినట్లు తిడుతున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. రొంపిచర్ల గ్రామం నందు గల శ్రీ వెంకటేశ్వర డైరీ హద్దు లలో ప్రస్తుతం సంగం డైరీ వారు పనిచేస్తున్నట్లు, డైరీని పూర్తిగా ఓపెన్ చేసిన తర్వాత పైపుల ద్వారా వేస్ట్ వాటర్ ను వాగులోకి వదలడానికి పైపులు వేసినట్లు, వేస్ట్ వాటర్ వాగులోకి విడుదల చేసినట్లయితే ప్రజలకు మరియు వారి పశువులకు హాని జరుగుతుందని, పశువులు ఆ నీరు త్రాగే ప్రమాదం ఉండటంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు రావచ్చునని, అదనంగా భవిష్యత్తులో ఈ పైపుల ద్వారా రసాయనాలు కూడా వదిలే అవకాశం ఉండటం తో వాగులోకి వేస్ట్ వాటర్ విడుదల చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని రొంపిచర్ల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణానికి చెందినటువంటి ఫిర్యాది హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు, ఇటీవల ఫిర్యాది తన యొక్క హోటల్ ను అభివృద్ధి చేసుకునే క్రమంలో హోటల్ నిర్మాణం మరియు హోటల్ యొక్క డిజైనింగ్ ఇంటర్నల్ వర్క్ కొరకు ఫిర్యాదుకు తెలిసిన తన స్నేహితుడి ద్వారా హైదరాబాద్ నగరం నందు ఇంటీరియల్ వర్క్స్ చేసే వారిని సంప్రదించగా తను మరియు అతని కంపెనీ ఇంజనీర్ ఇద్దరు కలిసి ఫిర్యాది హోటల్ ను చూసి కావలసినవి అన్నీ నోట్ చేసుకొని ఫిర్యాదు యొక్క హోటల్ పని పూర్తి చేయుటకు 31,50,000/- రూపాయలు ఫిర్యాదుతో కాంట్రాక్టు కుదుర్చుకొని ఈ పూర్తి వ్యవహారం అంతయు అగ్రిమెంట్ ప్రకారం రెండు నెలలు గడువు లోపు పని అంతా పూర్తి చేస్తామని ఒప్పందం కుదుర్చుకొని అడ్వాన్సు గా 22,50,000/- రూపాయలు వారికి ఇచ్చినట్లు, ఫిర్యాది కాంట్రాక్టు కుదుర్చుకున్న ఒక వారం చిన్న చిన్న పనులు మొదలుపెట్టి వారు హైదరాబాద్ వెళ్ళినట్లు, పని అలస్యం అవుతుండని ఫిర్యాది ఎన్నోసార్లు వారిరువురికి ఫోన్ చేయగా ఫిర్యాదు ఫోన్ లిఫ్ట్ చేయనట్లు, అగ్రిమెంట్ టైం పూర్తయిందని ఫిర్యాదు వారికి తెలియపరిచినను ఎటువంటి సమాధానాలు ఇవ్వకుండా ఫిర్యాది వద్ద డబ్బులు తీసుకొని ఉద్దేశపూర్వకంగా మోసం చేసినందుకు గాను చట్టపరమైన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన ఫిర్యాది వద్ద నుండి చిత్తూరు నందు నివాసం ఉంటున్న వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని మూడు దఫాలుగా 6,60,000/- రూపాయలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా కాలయాపన చేస్తే ఫిర్యాదిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, ఫిర్యాది ఉద్యోగం ఎందుకు ఇప్పించవని అడిగితే మీ డబ్బులు నీకు ఇస్తాను అని నమ్మబలికించి యాక్సిస్ బ్యాంక్ కు సంబంధించిన రెండు చెక్కులు ఇచ్చి విత్ డ్రా చేసుకోమని చెప్పినట్లు సదరు ఆ చెక్కులను బ్యాంకు నందు సంప్రదించగా ఆ ఖాతాలో డబ్బులు లేనట్లు తెలిపినట్లు, కావున ఉద్దేశపూర్వకంగా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినందుకు అతని పై గాను చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఫిర్యాది డ్వాక్రా గ్రూప్ యానిమేటర్ గా పనిచేస్తున్నట్లు, ఆమెకు చిలకలూరిపేట లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు అకౌంట్ ఉన్నట్లు,ఫిర్యాది ఖాతా నుండి 99,500/- రూపాయలు వేరే ఖాతా కు బదిలీ అయినట్లు బ్యాంక్ వారు తెలిపినట్లు, కావున తన ప్రమేయం లేకుండా వేరే ఖాతాకు బదిలీ అయిన విషయం గురించి విచారణ చేసి న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (అడ్మిన్) జె వి.సంతోష్ హాజరు అయ్యారు. అదేవిధంగా పిజిఆర్ఎస్ కు వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.



# భక్తులతో కిటకిటలాడిన కాకాని శివాలయం

-వివిధ సేవా రుసుములు ద్వారా 9.1 లక్షల ఆదాయము







**పెదకాకాని, నవంబర్17. లక్ష్యం న్యూస్:** కార్తీకమాసము చివరి సోమవారము పురస్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు వివిధగా విరాళములు సమర్పించినారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.9,10,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సోమవారము శ్రీ స్వామి వారిని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని దంపతులు దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ స్వాగతము పలికినారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకము చేయించుకొని అనంతరము ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేదఆశీర్వచనము చేయగా ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదము, చిత్రపటము అందజేసినారు.

# యువతలో స్ఫూర్తి నింపనున్న సర్దార్ 150

## యూనిటీ మార్చ్-డి ఆర్ ఓ మురళి

–ఈ నెల 19న నరసరావుపేట లో సర్దార్ 150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర




**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)** సర్దార్ 150 యూనిటీ మార్చ్ యువతలో స్ఫూర్తి నింపనున్నదని పల్నాడు జిల్లా డి ఆర్ ఓ మురళి అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు సోమవారం నరసరావుపేట కలెక్టరేట్ లో ఈ నెల 19న నరసరావుపేట లో నిర్వహించనున్న సర్దార్ 150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా డి ఆర్ ఓ మురళి మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ 150 యూనిటీ మార్చ్ మేరా యువ భారత్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు, విభజిత భారతాన్ని ఏకతా సూత్రంలో కట్టిన సర్దార్ పటేల్ నాయకత్వ ఆదర్శాలను "ఏక్ భారత్ %-% ఆత్మనిర్భర్ భారత్" గా యువత తమ జీవన విధానంలో అనుసరించమని ప్రేరేపించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని అన్నారు. అలాగే ఈ యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మై భారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ 150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు బాపట్ల జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10 :30 గంటలు ఎస్ ఎస్ %ఉ% ఎన్ కాలేజ్ క్రీడా మైదానం వద్దనుండి మొదలై శివుడు బొమ్మ సెంటర్ మీదుగా ఎస్ ఎస్ %ఉ% ఎన్ కాలేజ్ వరకు మునుసున్నదని వరకు జరగనున్నదని తెలిపారు. అలాగే అక్టోబర్ 6న, గౌరవనీయ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా, ఎంవై భారత్ పోర్టల్ ద్వారా ప్రారంభించిన సర్దార్ 150 యూనిటీ కాంపెయిన్ లో భాగముగా సోషల్ మీడియా రీల్ పోటీ, నిబంధ రచనా పోటీ మరియు సర్దార్ 150 యువ నాయకుల కార్యక్రమం లో పాల్గొని ఎంపికైన 150 మంది విజేతలకు, జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు. బి జె పై ఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పులిగుజ్జు మహేష్ మాట్లాడుతూ యువత ఈ చారిత్రక కార్యక్రమంలో భాగస్వాములై యూనిటీ మార్చ్ ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నరసరావుపేట ఎస్ ఎస్ %ఉ% ఎన్ కాలేజ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ అన్నదాసు సరళ కుమారి పాల్గొన్నారు.

## కూలి పనికి వెళ్లి పాము కాటుతో వివాహిత మృతి



**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగన్న పాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కూలి పనులకు వెళ్లిన ఓ వివాహితను పాము కాటు వేయడంతో ఆమె చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది.గంగన్న పాలెం గ్రామానికి చెందిన జటావతు ప్రియాంతి బాయి (26)కోమిటినేని వారిపాలెం గ్రామ సమీపంలో ముసుకుట్ల శివప్రసాద్ అనే వ్యక్తికి చెందిన పొలంలో పత్తి తీసే కూలి పనికి వెళ్లారు. ఉదయం 11:45 గంటల సమయంలో పొలంలో పని చేస్తుండగా ఆమె ఎడమ కాలు యాంకిల్ (చీలమండ) వద్ద రక్తపింజర పాము కాటు వేసింది.పాము కాటు వేసిన వెంటనే తోటి కూలీలు ఆమెను చికిత్స నిమిత్తం చిలకలూరిపేటలోని వీర శంకర్ హాస్పిటల్కు ఆటోలో తరలించే ప్రయత్నం చేశారు. అయితే, ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలోనే విషం వేగంగా శరీరమంతా వ్యాపించడంతో ప్రియాంతి బాయి మృతి చెందింది. ఈమెకు 2019వ సంవత్సరంలో వివాహం జరిగింది, అయితే వీరికి పిల్లలు లేరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## పాత గాజువాక జంక్షన్‌లో సర్దార్‌150 యూనిటీ మార్చ్ (ఐక్యత నడక) దిశానిర్దేశం యూనిటీ మార్చ్‌పాల్గొన్న:ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం,గాజువాక లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17 ::** విశాఖపట్నం పాత గాజువాక లో 'ఐక్యత నడక) దిశానిర్దేశం యూనిటీ మార్చ్' దేశ ఐక్యతకు కొత్త దిశానిర్దేశం చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో సోమవారం పాత గాజువాక జంక్షన్‌లో సర్దార్‌150 యూనిటీ మార్చ్ (ఐక్యత నడక) ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'పల్లా' మాట్లాడుతూ 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్'' లక్ష్యాలను సాధించేందుకు యువతలో ఐక్యత, దేశభక్తి, పౌర బాధ్యతను పెంపొందించడానికి ర్యాలీ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు, యువత మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత భావనలను నింపాలన్నదే 'యూనిటీ మార్చ్' సంకల్పమన్నారు. 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువతలను తమ దైనందిన జీవనంలో పాటించాలన్నారు. పౌరుల మధ్య పరస్పర అవగాహన, విశ్వాసాన్ని ర్యాలీ మరింత పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టే ఒక భావన అని పేర్కొన్నారు. 'దేశ నిర్మాణం అనేది కేవలం ప్రభుత్వం పని మాత్రమే కాదు, ప్రతి భారతీయుడి భాగస్వామ్యం అవసరం. ఈ మార్చ్ ఆ భాగస్వామ్యాన్ని కోరుతోంది' అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమానికి ముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత మాతా చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యూనిటీ మార్చ్ ప్రతిజ్ఞ చేయించారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ గొల్లి మహేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నాగబోయిన నాగేశ్వరరావు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర సలహా కమిటీ పూర్వపు సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, ప్రస్తుత సలహాదారు కొండా ప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. దానేష్, బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కే. నర్సింగరావు, బిజెపి ఉపాధ్యక్షులు సారిపల్లి సూరిబాబు, దాడి రమేష్, పాలిమేర శ్రీనివాస్, ఏపీజీబీసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్ :**మండలం లోని పోతవరం గ్రామ వాస్తవ్యులు జనాబ్ షేక్ మొహమ్మద్ సాహెబ్ కుమార్తె వివాహం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు ఫాతిమా – మస్తాన్ వలి ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో వారివెంట చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా, మాలెంపాటి రామారావు తదితరులున్నారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 18-11-2025

# ఏపీ లాయర్ల మరణ ప్రయోజనాల స్కీమ్‌లో రూ.46 కోట్లు విడుదల

- నరసరావుపేట లాయర్లు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు




**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మృతి చెందిన లాయర్ల కుటుంబాలకు చెందిన పెండింగ్ డెత్ బెనిఫిట్స్‌ను క్లియర్ చేస్తూ రూ.46 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా సోమవారం నరసరావుపేట జిల్లా కోర్టు పరిసరాల్లో లాయర్లు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ (%ాూ. "ాూజీఛ్వం%' %జెనశ్రీటుటీవ ఖీబఊ%) ద్వారా నిర్వహించబడే ఈ స్కీమ్‌లో మృతిచెందిన లాయర్ల నామినీలు లేదా ఆధారపడినవారికి రూ.4 లక్షల డెత్ బెనిఫిట్ మరియు రూ.10 వేల ఫ్యూనరల్ ఖర్చులు అందజేస్తారని అన్నారు. గతంలో వెల్ఫేర్ ఫండ్ కమిటీ ద్వారా దాదాపు 1,200 మంది మృత లాయర్ కుటుంబాలకు రూ.50 కోట్లకు పైగా పంపిణీ చేశారు. ఈసారి విడుదలైన రూ.46 కోట్లు 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌లో భాగమని అన్నారు. నరసరావుపేట అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ తరపున మృత లాయర్ కుటుంబానికి అదనంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తారు. దీంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం రూ.4 లక్షలు, స్టేట్ బార్ కౌన్సిల్/లోకల్ అసోసియేషన్ కలిపి మొత్తం రూ.9 లక్షల వరకు అందిస్తారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది లాయర్ల కుటుంబాలకు ఈ నిధుల విడుదల భారీ ఉపశమనం కలిగించింది. గత ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో పడిన ఈ బిల్లులను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్లియర్ చేసినందుకు లాయర్ల సంఘాలు సీఎం చంద్రబాబును కొనియాడుతున్నాయి.

### ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగావకాశాలపై

# అవగాహన కార్యక్రమం

## పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట నవంబరు 17 (లక్ష్యం న్యూస్)::**
నవంబరు 19న ఉదయం 10.00 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకూ ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగాలపై స్థానిక ఎస్.ఎస్. ఎన్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. 16 ఏళ్ల నుంచి 20 ఏళ్ల యువత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్మీలో అగ్నివీర్ తరహాలో ఎయిర్ ఫోర్స్ లో అగ్నివీర్ వాయు గా బాధ్యతలు నిర్వర్తించే అవకాశాలున్నాయన్నారు. కేంద్ర సాయుధ బలగాల్లో జిల్లా యువత మరింత ఎక్కువ మంది ఉపాధిపొందేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆర్థిక వసతులు లేక విద్యార్థుల చదువులు ఆగకూడదు

## : బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా

# మాచర్లలో మినీ డైనింగ్ హాల్ ప్రారంభం




**మాచర్ల (లక్ష్యం న్యూస్):**
ఆర్థిక మౌలిక వసతులు లేక ఏ ఒక్క పేద విద్యార్థి కూడా చదువుకునే అవకాశాన్ని కోల్పోకూడదని 'బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్' సంస్థ ఫౌండర్ షేక్ చాంద్ పాషా అన్నారు. స్థానిక ఎంపీపీఎస్ ఎస్‌టీ కాలనీ పాఠశాలలో సోమవారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో నిర్మించిన మినీ డైనింగ్ హాల్‌ను చైర్మన్ చాంద్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ, పేదరికం కారణంగా వసతులు లేని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించలేకపోతున్నారని, ఈ సదుద్దేశంతోనే ఈ ప్రాంతంలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. చదువుకున్న ప్రతి విద్యార్థి అభివృద్ధి చెంది ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆడపిల్లల మనోధైర్యం కోసం అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) కె. కోటేశ్వరరావు, అల్లి సురేష్, సంస్థ ఏపీ కో-ఆర్డినేటర్ తాటి భాస్కర బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రసాద్, సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ జె. గంగాధర బాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తాటి రాజశేఖర్, బి.ఎం. శాస్త్రి, ఇ. చిన్ని, ప్రకాష్, ఎస్ఎంసీ ఛైర్మన్ నీలిమ పాల్గొన్నారు. అనంతరం, సేవా కార్యక్రమాలు అందిస్తున్న చాంద్ పాషతో పాటు ఎంఈఓలు కోటేశ్వరరావు, సురేష్, తాటి భాస్కర బాబులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు

## చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# రామాపురం బీచ్‌లో ఆత్మీయ సమ్మేళనం

## - ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు..




**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**
జాతీయ పత్రిక దినోత్సవం,మరియు కార్తీక వన సమారాధననీ పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ సంస్థ అయిన ప్రెస్ క్లబ్, చిలకలూరిపేట యూనియన్ కుటుంబ సభ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలసి చీరాల రామాపురం బీచ్‌లో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా సోదరుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. నిత్యం వార్తల వేటలో, ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమై ఉండే జర్నలిస్టులు, ఈ ఆత్మీయ సమ్మేళనం సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా ఉల్లాసంగా గడపడానికి ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా, కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులంతా మొదటగా ఉల్లాసంగా సముద్ర స్నానం చేశారు. సముద్రపు ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరుతూ, కొద్దిసేపు తమ వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ కాలక్షేపం కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం, అందరూ కలిసి ఒకే చోట కూర్చుని రుచికరమైన భోజనాలు చేశారు. పత్రికా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్ర స్థాయిలో అనుభవాలు, అలాగే జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మీయ సమ్మేళనం పత్రికా సోదరుల మధ్య మరింత బంధాన్ని, సహకారాన్ని పెంచేందుకు దోహదపడిందనీ చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్,ఆలపాటి ఆంజనేయాలు,తోట మల్లిఖార్జున రావు,సత్యం ,సయ్యద్ సిద్ధిక్, గూడూరి సుబ్బు,దీవి దాసు, మేడూరి ఆంజనేయాలు, మురుకుట్ల శ్రీధర్ కుమార్(బుజ్జి),సి సి. సుభాని. కోచర్ల చందు, రావిపాటి రాజా. కే.రమేష్.ఎన్ .శ్రీకాంత్ .కొనికి సాంబశివరావు.మనోహర్. సుందర బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ ను పరామర్శించిన పార్టీ నాయకులు




**చిలకలూరిపేట నవంబర్ 17 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరులోని బృందా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ లింగం శెట్టి ఈశ్వరరావు, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం ప్రసన్న తదితరులు ఆసుపత్రికి వెళ్లారు. వారు ఉప్పుటూరి అనిల్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఉప్పుటూరి అనిల్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.దితరులున్నారు

# కోటప్పకొండలో మాదిగ సోదరుల కార్తీక వన సమారాధన అన్నదానం

## - కార్తీక వన సమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
కార్తీక మాసం సందర్భంగా జరుగుతున్న వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో ఐక్యత, సామరస్యం బలోపేతం చేసే దిశగా తన సహకారాన్ని అందిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండలోని హిందూ మాదిగల అన్నదాన సత్రంలో మాదిగ సోదరులు నిర్వహించిన "కార్తీక వన సమారాధన" కార్యక్రమంలోనూ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదానం జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొని ఆశీర్వచనం అందించారు. కోటప్పకొండ వద్ద జరిగిన ఈ కార్యక్రమం హిందూ సాంప్రదాయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శించింది. డాక్టర్ చదలవాడ అరవింద బాబు గత కొంత కాలంగా అన్ని కులాలు, మతాల వారి కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని ప్రజలకు దగ్గరవుతూ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు




**విశాఖపట్నం,నవంబర్ 17.(లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. దంపతులు ఆలయానికి విచ్చేయగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ప్రధాన అర్చకులు మరియు వేద పండితులు నాదస్వర, వేదమంత్రాలతో దంపతులకు స్వాగతం అందించారు. ముందుగా మాధవ్ దంపతులు స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని అనంతరం స్వామివారి దివ్యదర్శనం చేసుకున్నారు. తర్వాత వేద పండితులు వేద గోషాల మధ్య ప్రత్యేక వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారిస్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు .

# బూత్ కమిటీల ఏర్పాటు ఎంతో కీలకం..

# వార్డులలో పర్యటించి వైసిపి శ్రేణులతో భేటీ

## - దక్షిణ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17: వార్డ్ స్థాయిలో బూత్ కమిటీల ద్వారానే వైసీపీ పటిష్టం అవుతుందని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ అన్నారు. 32 34 36 37 వార్డులలో సోమవారం వాసుపల్లి గణేష్ కుమార్ పర్యటించారు. కార్పొరేటర్లు వార్డు అధ్యక్షుల తో సమావేశం నిర్వహించి బూత్ కమిటీ, వార్డు కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలు ఎలా వేయాలో వారికి వివరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే మార్చిలో జీవీఎంసీ ఎన్నికలు వుంటాయన్నారు. కాబట్టి, బూత్ కమిటీల ఏర్పాటు ఎంతో కీలకం అన్నారు. పార్టీలో కష్ట బడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్టీ డిజిటల్ బుక్ ద్వారా నాయకులు కార్యకర్తల పని తీరును పార్టీ అధిష్టానవర్గం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి బూత్ కమిటీల ఏర్పాటు విషయంలో ఎలాంటి ఏమరపాటు వద్దని హితవు పలికారు. పని చేసే వారికి కమిటీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 34వ వార్డ్ లింగం శ్రీను, 36 వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ షకిల్, 37వ వార్డ్ అధ్యక్షులు ఆకుల యేసు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయి డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గంగల్ల రామరాజు, సౌత్ ప్రెసిడెంట్లు ఈ కార్యక్రమంలో సౌత్ ప్రెసిడెంట్లు జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ, వార్డ్ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రంలో నిబంధనలు పాటించాల్సిందే: మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్



మాచర్ల: (లక్ష్యం న్యూస్)
పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ఆదేశాల మేరకు, పత్తి రైతుల నుంచి కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా లేదా అని పరిశీలించేందుకు మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ అడిగొప్పుల గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుర్గి మండలం అడిగోప్పుల లోని లక్ష్మీ నరసింహా జిన్నింగ్ మిల్స్‌లో మాచర్ల మండలానికి సంబంధించిన పత్తి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న లావాదేవీలను తాసిల్దార్ కిరణ్ కుమార్ పరిశీలించారు.

**రికార్డుల పరిశీలన**

తాసిల్దార్ కిరణ్ కుమార్ వెంట అగ్రికల్చర్ మార్కెట్ యార్డు కార్యదర్శి, సూపర్‌వైజర్ ఉన్నారు. కొనుగోలు కేంద్రంలో మాచర్ల మండల రైతులకు సంబంధించిన పత్తి కొనుగోలు వివరాలను, తేమ శాతం కొలిచే మీటర్ పనితీరును స్వయంగా పరిశీలించారు. మిల్లు నందు నిల్వ ఉన్న పత్తి పరిమాణం, అందుకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రైతులకు అసౌకర్యం కలగవద్దు**

ఈ సందర్భంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సిబ్బందితో, మార్కెటింగ్ శాఖ సిబ్బందితో, మిల్లు యాజమాన్య ప్రతినిధులతో తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడారు. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ మొత్తం ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన వారికి గుర్తు చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు కల్పించిన సౌకర్యాలు, చెల్లింపుల విధానం గురించి రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించి, ఏవైనా సమస్యలుంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులకు తాసిల్దార్ కిరణ్ కుమార్ సూచించారు.

# అవినీతికి తావు లేకుండా ఇంటి పట్టాల సర్వే: హౌసింగ్ ఏఈ మరియదాసు



మాచర్ల (లక్ష్యం న్యూస్)
ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక గృహ నిర్మాణ పథకం కింద జరుగుతున్న ఆవాస్ 2.0 సర్వేను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసు కోరారు. ఈ సర్వే ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను పర్యవేక్షించిన అనంతరం ఏఈ మరియదాసు మాట్లాడుతూ, గృహ నిర్మాణానికి సంబంధించిన ఈ సర్వేలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు.
లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా, దళారులు చెప్పే తప్పుడు మాటలకు మోసపోవద్దని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ప్రారంభించాలి

- ఈ నెల 20 వ తేదీన నరసరావుపేటలో జరిగే ధర్నాను విజయవంతం చేయండి
- కరపత్రాలు పంపిణీ చేసిన సిఐటియు నాయకులు




**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అమలు చెయ్యకుండా సుమారు సంవత్సరంన్నర కాలయాపన చేసింది. వెల్ఫేర్ బోర్డులో డబ్బులు ఉన్న భవన కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రారంభించటంలేదు. వచ్చే నెలలో ఇస్తాం, ఆ పై నెలలో ఇస్తాం అని కాలం గడపడమే తప్ప సంక్షేమ పథకాలు ప్రారంభం కాలేదు. వెంటనే బిల్డింగ్ వర్కర్లందరికీ చట్టప్రకారం అమలుకావాల్సి సంక్షేమ పథకాలు ప్రారంబించాలని డిమాండ్ చేస్తూ సంక్షేమ పథకాల సాధనకై నవంబర్ 20 వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రంలో, గాంధీ పార్కువద్ద (ధర్నాచౌక్) జరుగనున్న ధర్నాల్లో అత్యధిక మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాల్సిందిగా పల్నాడు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కమిటి పిలుపునిస్తున్నది. కరపత్రాలు పంపిణీ చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముల సురేష్ పటాన్ మస్తాన్వలి దార్ల ఫ్రాన్సిస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖలో కొలువుల పండుగ

**- పూర్తయిన ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ**
**- 1284 మందికి ఉద్యోగాలు..**
**- సెలక్షన్ లిస్ట్ విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**- గడిచిన రెండేళ్లలో 9 వేలకుపైగా పోస్టుల భర్తీ**
**- డాక్టర్లు, సిబ్బందితో కలకలలాడుతున్న ప్రభుత్వ హాస్పిటలు**
**- భర్తీ ప్రక్రియలో మరో 7 వేలకుపైగా పోస్టులు**

**హైదరాబాద్, నవంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :**

డాక్టర్లు, వైద్య సిబ్బందితో ప్రభుత్వ హాస్పిటళ్లు కళ కళలాడుతున్నాయని పేషెంట్లకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ (గ్రేడ్%-%2) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను సోమవారం ఆయన విడుదల చేశారు. ప్రభుత్వ హాస్పిటళ్లలోని 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి గతేడాది చివరిలో మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేయగా, 24,045 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 23,323 మంది బోర్డు నిర్వహించిన పరీక్షకు (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) హాజరయ్యారు. వీరిలో పోస్టులకు ఎంపికైన వారి జాబితాను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధం చేయగా, సెక్రటేరియట్‌లో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఇతర అధికారులతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం ఆ జాబితాను విడుదల చేశారు. అనంతరం, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు, వారు సాధించిన మార్కుల వివరాలను బోర్డు వెబ్‌సైట్‌లో అధికారులు అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 9 వేలకుపైగా పోస్టులను భర్తీ చేశామని, మరో 7 వేలకుపైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ వంటి ముఖ్యమైన పోస్టులతో పాటు, వైద్య సేవలు మెరుగుపర్చేందుకు అవసరమైన ఇతర అన్నిరకాల పోస్టులనూ భర్తీ చేస్తున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి డాక్టర్లు, సిబ్బంది లేక వెలవెలబోయిన హాస్పిటళ్లు, ఇప్పుడు కలకలలాడుతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. డాక్టర్లు, సిబ్బంది రాకతో ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వీలైనంత త్వరలో మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

# పుణ్యక్షేత్రాల సందర్శన





తాడికొండ,నవంబర్ 17(లక్ష్యం)
ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యనమంద్ర సత్య సీతారామ శర్మ మరమల్ల రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర సుభిక్షాన్ని కాంక్షిస్తూ సంఘ సభ్యులకు రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలను నవంబర్ 14,15, 16 అనగా శుక్ర,శని,ఆదివారాల్లో సందర్శించి ఆ ఆ క్షేత్రాలలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అచ్చట ఆలయ పండితులు వీరిని ఘనంగా ఆశీర్వదించారు. వీరితో పాటు ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్,రాష్ట్ర కోశాధికారి మురికిపూడి కృష్ణ కిషోర్ ఉన్నారు. అలాగే నంద్యాల జిల్లా ఎస్ కొత్తూరు గ్రామంలో సుబ్రమణ్య స్వామిని దర్శించుకుని అనంతరం ఆది శైవుల ఆత్మీయ సమావేశం మరియు కార్తీక సమారాధనలో పాల్గొన్నారు. రాష్ట్ర సుభిక్షాన్ని సంఘ సభ్యులకు కాంక్షిస్తూ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి వీరితో సంఘ సభ్యులు జరిపిన పుణ్యక్షేత్ర దర్శన కార్యాల పట్ల ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ఎన్.కె శర్మ,ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘ రాష్ట్ర మహిళా ప్రతినిధి శ్రీమతి కె.శర్వాణి, గుంటూరు జిల్లా ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె మల్లిక, ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ అర్చక సంఘం జిల్లా మహిళా ప్రతినిధి శ్రీమతి కె సుభాషిణి,సీనియర్ పాత్రికేయులు వైవిఆర్ కె కిషోర్, దినేష్,బాలాజీ శర్మలు వీరికి శుభాకాంక్షలు,ధన్యవాదాలు తెలియజేశారు.

# పూరిల్లు దగ్ధమైన బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన 786 షేక్ రఫీ.

లక్ష్యం న్యూస్( నాయుడుపేట) నవంబర్-17
నాయుడుపేట పట్టణంలోని లోతువాని గుంటలో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి లోతు వానిగుంట లోని బాదితురాలు నివాసానికి చేరుకుని దగ్ధమైన పూరిల్లు ను పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో సుబ్బమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయింది అంతేకాకుండా ,పక్కనే ఉన్న రవణమ్మ ఇల్లు పాక్షికంగా దగ్ధ మవడాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు,గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్ ను సందర్శించిన వెలగలేటి గంగాధర్..



లక్ష్యం న్యూస్
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్గుంటూరు బ్రాంచ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పవన్ గారు సాదరంగా స్వాగతం పలికారు. ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది క్రెడిట్ సొసైటీలో బ్రాహ్మణులకు ఇంటి, బంగారంపై ఇచ్చే రుణాలు, బ్రాహ్మణ మహిళలకు రుణాలు, బ్రాహ్మణ యువత చిరు వ్యాపారాలు పెట్టుకోవడానికి రుణాలు, అర్చకులకు అర్చకమిత్ర, పురోహిత మిత్ర పథకము బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు క్రెడిట్ సొసైటీ మరింత బలోపేతం, క్రెడిట్ సొసైటీ సభ్యత్వాలు చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలని దానిపై సొసైటీ మేనేజర్ గారితో చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పవన్, చలపతి, బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి జితేంద్ర గుప్తా, ప్రతాప ప్రసాద్, జంధ్యాల సాయి రాదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు

విజయవాడ, నవంబర్ 17, (లక్ష్యం న్యూస్

ఏపీ సీఎం చంద్రబాబుకేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీ సీఎం మాట్లాడుతున్నంతసేపు తన చప్పట్లతో ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. అలాగని ఆయన ఏదో ఒక దమ్మీ కేంద్రమంత్రి కాదు. అక్షరాల ప్రధాని నరేంద్ర మోడీ కోర్ టీం లో ఉన్న నేత. 2018లో ఎన్డీఏనుంచి దూరమయ్యారు చంద్రబాబు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై పనిచేసిన ఆయన.. ఉన్నఫలంగా కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు. ఆ సమయంలో కేంద్ర పెద్దలతో ఢీ కొట్టినంత పని చేశారు. అప్పుడే ఏపీలో చంద్రబాబు పని పట్టాలని కేంద్ర పెద్దలు నిర్ణయించుకున్నారు. కేంద్రానికి చెందిన ప్రత్యేక టీం ఏపీలో పనిచేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం వెనుక బిజెపి వ్యూహాలు ఉన్నట్లు అప్పట్లో టిడిపి అనుమానించింది. అయితే 2019 నుంచి 2024 మధ్య ప్రతి పరిణామాన్ని గుణపాఠంగా మార్చుకుంది టిడిపి. తన తప్పు తెలుసుకున్న చంద్రబాబు కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇప్పటికీ కేంద్ర పెద్దలు చంద్రబాబును నమ్మడం లేదన్న ప్రచారానికి చెక్ చెబుతూ.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు అభినందనలతో ముంచెత్తడం విశేషం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో.. సిఐఐ నేతృత్వంలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరిగింది. దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని ఈ పెట్టుబడుల సదస్సుతో తేలిపోయింది. గత కొద్ది రోజులుగా ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏర్పాటు అవుతున్నాయి. తద్వారా ఏపీకి తమ సాయం ఉంటుందని కేంద్రం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. 2014 నుంచి 2024 వరకు ఏపీ విషయంలో కేంద్రం నుంచి అసంపూర్ణ సహకారం అందేది. కానీ గడిచిన 17 నెలల కాలంలో కేంద్రం వైఖరి చూస్తుంటే ఏపీ పట్ల పూర్తి ఉదారస్వభావం చూపుతున్నట్లు అర్థమవుతోంది. స్వయంగా ప్రధానికి అత్యంత సన్నిహితుడు అయిన పీయూష్ గోయల్ ఏపీ సీఎం చంద్రబాబు పట్ల చూపుతున్న గౌరవం చూస్తుంటే మాత్రం.. బిజెపి పెద్దలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా చంద్రబాబు అవతరించారని అనడంలో ఎటువంటి అతిశయక్తి లేదు.

# ఇరువురి మధ్య జరిగిన గొడవలో పరస్పర ఫిర్యాదులతో ఇరువురుపై కేసు నమోదు. ఎస్ ఐ టి శివరామకృష్ణ



యడ్లపాడు నవంబర్ 17 లక్ష్యం న్యూస్
గ్రామానికి చెందిన తుమ్మపూడి సంపత్ కుమార్ అతని బంధువు కొడిరెక్క జయరాజు తో కలిసి మోటార్ సైకిల్‌పై సెంటర్ వైపు వెళ్తుండగా వెనుకనుంచి ఎవరో పిలిచినట్లు అనిపించి సడన్ గా బ్రేక్ వేయగా వెనుక నుంచి గ్రామానికి చెందిన బాషా మరియు ఇద్దరు వస్తున్న బైక్ వారి బైక్ ను ఢీ కొట్టింది, ఈ క్రమంలో వారిరువురి మధ్య గొడవ జరిగి వారిలో ఒకరు కడియంతో సంపత్ తలపై కొట్టగా రక్తగాయం అయింది. ఆ విషయమై ఫిర్యాదు చేయగా భాష మరియు ఇద్దరిపై ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.సదరు విషయం గురించి మాట్లాడడానికి వచ్చిన ఒరుసు ఏడుకొండలు పై గ్రామానికి చెందిన అనంతరాజు మరికొంత మంది దాడి చేశారు. సదరు ఘటనపై ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరొక కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# పల్నాడులోని రైల్వే సమస్యలను పరిష్కరించండి

**- సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కోరిన టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**





**నరసరావుపేట నవంబర్ 17 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా పరిధిలోని పలు రైల్వే సమస్యలను పరిష్కారించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కోరారు. ఈరోజు సికింద్రాబాద్ లో జిఎం ను కలసి ఎంపీ లావు వినతి పత్రాన్ని సమర్పించారు. పెదకూరపాడులోని ఎల్ సి నెం.27, సత్తెనపల్లిలోని ఎల్ సి నెం.40, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు వద్ద ఎల్ సి నెం. 81 వద్ద మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) నిర్మాణానికి టెండర్లు త్వరగా పిలిచి, ప్రాజెక్ట్ లను పట్టాలెక్కించాలని కోరారు. బెల్లంకొండలోని ఎల్ సి నెం.53 వద్ద ఆర్ఓబి ని మంజూరు చేయాలని కోరారు. గిరిజపోలు మరియు మేరికపూడి గ్రామాల మధ్య ఉన్న ఎల్ సి నెం.గేట్ 294 ను ప్రస్తుత స్థానం నుండి 150 మీటర్లు ప్రక్కకు తరలించాలని అభ్యర్థించారు. మాచర్ల రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ఫుట్‌పాత్ నిర్మాణం చేయాలని, కాలువ నిర్మాణం, ఆర్అండ్ బి రోడ్ నుండి మాచర్ల రైల్వే స్టేషన్ వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు నిర్వహించాలని కోరారు. గురజాల, రెంటచింతల రైల్వే స్టేషన్లలో ప్రాథమిక సౌకర్యాలు, మాచెర్ల-విజయవాడ మెము రైల్ (నెం.67228)కు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ వద్ద రైలు నెం.12795/12796 (ఎంప్లాయీస్ రైలు) మరియు రైలు నం.17221/17222 ఎల్ టి టి ఎక్స్‌ప్రెస్, భవనగర్ ఎక్స్ ప్రెస్ (రైల్ నెం.12755/12756) లకు స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. పెదకూరపాడు రైల్వే స్టేషన్ లో పల్నాడు ఎక్స్ ప్రెస్ (ట్రైన్ నెం. 12747/12748) కు, డెల్టా ఎక్స్‌ప్రెస్ (రైలు నెం.17645/17646)కు స్టాపేజ్ ఇవ్వాలని, పల్నాడు ప్రాంతంలో ఆలస్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే రైల్వే ప్రయాణీకులకు భద్రత సౌకర్యాలు పటిష్టం చేయాలని కోరారు. పేరేచర్ల రైల్వే స్టేషన్‌లో రైలు నెం 17254 ఔరంగాబాద్ - గుంటూరు రైల్ ను ఆపాలని అభ్యర్థించారు. గుంటూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (నెం.12705/76) పేరును అనవేమ ఎక్స్‌ప్రెస్ రైలుగా మార్చడం విషయంపై అభ్యర్థించారు. పల్నాడు జిల్లా ప్రజలను ప్రభావితం చేస్తున్న కీలకమైన ఈ రైల్వే సంబంధిత సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారానికి సహకరించాలన్న ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కోరిక మేరకు రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు.

# వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..

**- పోషణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి: జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్**



**మాచర్ల (లక్ష్యం న్యూస్ )**
దేశం కోసం, కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసి కష్టపడిన వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ప్రశాంతంగా జీవించాల్సిన చోట అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారిని నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్ హెచ్చరించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో రాయవరం గ్రామంలో సోమవారం రాత్రి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ శ్రీనివాస్ కల్యాణ్ మాట్లాడుతూ, పిల్లలు ఉన్నప్పటికీ నిరాదరణకు గురవుతూ, సరైన పోషణ, రక్షణ, నివాసం లేక వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయోవృద్ధులను రక్షించాల్సిన, పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలపైనే ఉందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ, నిరాదరణకు గురైన వృద్ధులు తమ సమస్యలను గురజాలలో గల ఆర్డీఓ కార్యాలయంలోని సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ నందు విన్నవించుకోవచ్చని తెలిపారు. అధికారులు సంబంధిత పిల్లలకు సమన్లు జారీ చేసి, సమస్య పరిష్కరించి, వృద్ధులకు పోషణకు తగిన ఆదేశాలు జారీ చేస్తారని వివరించారు. మాచర్ల న్యాయస్థానంలో కూడా తల్లిదండ్రులు తమకు జీవనం కష్టమైనప్పుడు భరణం కేసులను దాఖలు చేసుకోవచ్చని, అవసరమైన న్యాయ సహాయాన్ని మండల న్యాయ సేవా కమిటీ ఉచితంగా అందిస్తుందని జడ్జి ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై. రమేష్ బాబు, మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది ఇ. వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఫణి కుమార్, మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి, సర్పంచ్ పెండ్లి వెంకట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి నియోజకవర్గం పార్టీ ఆఫీసులో కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న: గండి బాబ్జి







**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 17** ::పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని మండలం పార్టీ కార్యాలయంలో రోజు ఉదయం 10 గంటలకు కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ లాండ్ సీడ్ చైర్మన్, విశాఖ జిల్లా పార్లమెంటు అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, లిమాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ లి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో పార్టీ బలపరిచే చర్యలు, కార్యాచరణ ప్రణాళిక, గ్రామస్థాయి ప్రజా సమస్యలు, అధికారుల నిర్లక్ష్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అలాగే ప్రాంతంలో జరుగుతున్న ప్రజా ఇబ్బందులు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను నాయకులు వివరించారు. పార్టీ కార్యకర్తల సమన్వయం, ప్రజలతో మరింత చేరువ కావడానికి చేపట్టాల్సిన విభిన్న కార్యక్రమాలపై కూడా మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో యువ నాయకులు గండి వంశీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కునిగంటి కనకరాజు, ఏఎంసి చైర్మన్ ఆవగడ్డ అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ రెడ్డి నారాయణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు సమూహంగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశం అనంతరం ఇంచార్జ్ వర్యులు ఎమ్మార్వో , ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్‌లకు ప్రజలు తెలియజేసిన వివిధ సమస్యలపై గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలు, పాస్‌బుక్‌లు, ఫీల్డ్ లెవెల్ ఇన్‌స్పెక్షన్లలో ఆలస్యం, రహదారులు మరియు డ్రైనేజీ సమస్యలు, భూసంబంధిత వివాదాలు వంటి అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. అధికారులకు ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం, అనవసర ఆలస్యాలు లేకుండా చర్యలు తీసుకోవడం, ప్రజలకు న్యాయం జరిగేలా పర్యవేక్షణ చేయడం వంటి విషయాలను లిబాబ్జీ లి స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలను నేరుగా ఇంచార్జ్ వర్యులకు తెలియజేసి స్పందన పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.